నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం
22 జులై 2025 పేజీలు : 08


## 'స్మార్ట్ స్ట్రీట్ బజార్' ప్రాజెక్టును వేగవంతం చేయండి



కమిషనర్ వైఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

వీధి వ్యాపారుల ఆర్థిక అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టు కింద చేపడుతున్న 'స్మార్ట్ స్ట్రీట్ బజార్' ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కెనాల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసి ఉన్న ఫుడ్ కోర్టులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ -మిగతా 2లో

## ప్రజా సమస్యల పరిష్కారమే.. ఇంటింటికీ తెలుగుదేశం లక్ష్యం




- పెనుబల్లి గ్రామంలో 29 లక్షలతో ఓవర్ హెడ్ వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి శంఖుస్థాపన
- విభేదాలు వీడి గ్రామాభివృద్ధికి పాటుపడండి
- గత ప్రభుత్వంలో టీడీపీ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు త్వరలోనే ఎత్తివేస్తామని హామీనిచ్చిన మంత్రి లోకేష్
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :

ఓ వైపు అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట ఆర్థిక పరిస్థితిని సరిదిద్దుకుంటూ.. మరోవైపు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధులు సమకూర్చుకుంటూ సుపరిపాలన అందివ్వడం సీఎం చంద్రబాబు నాయుడుకు మాత్రమే సాధ్యమని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి, మినగల్లు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించేందుకు ఇంటింటికెళ్లిన ఆమెకు మహిళలు మంగళ హారతులు పట్టి అభిమానం చాటుకున్నారు. ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా పలకరిస్తూ వారి సమస్యలు ఓపిగ్గా వింటూ ఇల్లిల్లూ తిరిగారు. పరిష్కారానికి అవకాశం వున్న సమస్యలను నాయకులును పురమాయించి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. వివిధ సమస్యలకు సంబంధించి ఆమె ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. -మిగతా 2లో

## నెల్లూరు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి

నెల్లూరు, మేజర్‌న్యూస్ :



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో నెల్లూరు జిల్లాలో జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అందుబాటులో లేనికారణంగా వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నెల్లూరు జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అందుబాటులో లేనికారణంగా నెల్లూరు జిల్లా వైఎస్ఆర్సిపి రీజినల్ కోఆర్డినేటర్‌గా మాజీ మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావుని పార్టీ కేంద్ర కార్యాలయం నియమించింది.

## కావలిలో ఒక్కొక్కటిగా బయటపడుతున్న రియల్ మోసాలు



తాజాగా ఓ అపార్ట్‌మెంట్‌లో ప్లాట్లు కొని మోసపోయిన బాధితులు

కావలి, మేజన్‌న్యూస్ :

కావలి పట్టణం, నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కొంత మంది ప్రజలను మోసం చేసి.. వారి నుంచి నగదును సంపాదించుకొని పబ్బం గడుపుతున్నారు. మోసపోయామని తెలిసిన తర్వాత బాధితులు.. ఆ రియల్ వ్యాపారుల వద్దకెళ్లి ప్రశ్నిస్తే.. వారిపై దౌర్జన్యం చేస్తూ డబ్బులు తిరిగి ఇవ్వకుండా కాలం గడుపుతున్నారు. అయితే బాధితులు పోలీసులను ఆశ్రయిస్తామంటే.. తిరిగి ఆ డబ్బులు ఇవ్వడం జరుగుతుంది.. ఇదీ ఇటీవల జరిగిన ఘటనను **'సూర్య'** దినపత్రిక ప్రచురించింది. అయితే తాజాగా అదే తరహాలో కావలి పట్టణంలోని స్వర్గీయ మాజీ ఎంపీ మాగుంట పార్వతమ్మ ఇంటి పక్కన ఓ అపార్ట్‌మెంట్ నిర్మాణం జరిగింది. ఆ అపార్ట్‌మెంట్ యజమాని వద్ద కొంత మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. అయితే వారందరూ పూర్తిస్థాయిలో డబ్బులు చెల్లించి మూడేళ్లు పూర్తయినప్పటికీ ఆ యజమాని కొనుగోలు చేసినవారికి అపార్ట్‌మెంట్‌లోని ప్లాట్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారు. అపార్ట్‌మెంట్‌లోని తమ ప్లాట్లు ఇవ్వాలని ఎన్నిసార్లు అడిగినప్పటికీ అదిగో.. ఇదిగో.. అంటూ ఇబ్బందులుకు గురి చేస్తున్నట్లు బాధితులు వాపోతున్నారు. పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో సోమవారం -మిగతా 2లో


తల్లిదండ్రుల జ్ఞాపకంగా.. మొక్కలు నాటే కార్యక్రమం 04 పేజీలో

# అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి మొత్తం 249 ఫిర్యాదులు..**



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదులు పరిష్కరించే విషయంలో కొన్ని శాఖలు వెనకంజలో ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్ సాహెబ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మోహన్ రావు, డిపిఓ శ్రీధర్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే, ఎడ్యుకేషన్, పోలీస్, గనుల శాఖ, డిజేబుల్ వెల్ఫేర్, దేవాదాయ శాఖ వంటి శాఖలు ప్రజా ఫిర్యాదులు పరిష్కారంలో వెనుకంజలో ఉన్నాయని బియాండ్ ఎస్.ఎల్.ఏ పోకుండా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. అంతేకాకుండా ప్రతి శాఖ కూడా ప్రజా ఫిర్యాదులకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు విషయంలో ఆడిట్ నిర్వహించుకోవాలని సూచించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 249 ఫిర్యాదులు అందాయని అందులో అధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి-103,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్‌కు సంబంధించి -16, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -16, పంచాయతీరాజ్-16, స్కూల్ ఎడ్యుకేషన్-15, మరియు పోలీస్ శాఖకు సంబంధించి-11 మిగతావి ఉన్నాయన్నారు. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖ అధికారులకు అందజేసి త్వరితగతిని పరిష్క రించవలసిందిగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కార విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు.

# వైసీపీ నాయకుడు బిరుదువోలు శ్రీకాంత్ అరెస్ట్



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్‌కు అత్యంత సన్నిహితుడు బిరుదువోలు శ్రీకాంత్ రెడ్డిని సోమవారం పొదలకూరు రస్తుం మైన్స్ కేసులో పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ఏ12గా ఉన్న బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని హైదరాబాద్‌లో రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గత కొద్దిరోజులుగా పరారై అజ్ఞాతంలో ఉన్న బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్న విషయం తెలిసిందే. క్వార్జ్ అక్రమ రవాణాకు పాల్పడ్డారనే అభియోగాలపై కేసు నమోదు చేశారు. పోలీస్ విచారణలో శ్రీకాంత్ ఎవరు పేరు బయట పెడతారన్న ఆందోళనలో వైసీపీ శ్రేణులు ఉన్నారు. ఇదే కేసులో నెల్లూరు సెంట్రల్ జైలులో కాకాణి గోవర్ధన్ రెడ్డి రిమాండ్ ఖైదీలో ఉన్నారు. ఏది ఏమైనా శ్రీకాంత్ రెడ్డి నోరు విప్పితే.. మరి కొంత మంది వైసిపి నేతలు అరెస్టయ్యే అవకాశం ఉంది.

# ప్రజా సమస్యల పరిష్కారమే ఇంటింటికి తెలుగుదేశం లక్ష్యం



*(మొదటి పేజీ తరువాయి)*

ఈ సందర్భంగా 29 లక్షలతో పెనుబల్లి గ్రామంలో నిర్మిస్తున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. ఏ సమస్య ఉన్నా సంకోచించకుండా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రజల బాగోగులు తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతున్నానన్నారు. విభేదాలు విస్మరించి ఐకమత్యంగా ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడాలని ఆమె కార్యకర్తలకు హితవు పలికారు. గత ప్రభుత్వంలో టిడిపి కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు త్వరలోనే ఎత్తివేస్తామని మంత్రి లోకేష్ హామినిచ్చారన్నారు. ఆడపడుచులా ఆదరించి తన విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. పాత, కొత్త నాయకులు పరస్పర సమన్వయంతో భేషజాలు వీడి పని చేయాలని కోరారు. తాను ఎవరి పట్ల వివక్ష పాటించనని, మనదంతా చంద్రబాబు నాయుడు గ్రూప్ అని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అన్నారు. వర్షాలు పడితే బురదమయంగా మారి విద్యార్థులకు అసౌకర్యంగా మారిన పెనుబల్లి హైస్కూల్ ప్లే గ్రౌండ్‌లో గ్రావెల్ తోలిస్తానని హామీనిచ్చారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ పురోగతి సాధిస్తుందన్నారు. గతంలో నాలుగైదు తరగతులకు ఒకే టీచర్ ఉంటే ఇప్పుడు క్లాస్‌కు ఒక టీచర్ నియామకం చేశాక.. ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చదించేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. నాణ్యమైన భోజనం, విద్యా కిట్లు అందజేసి ప్రభుత్వ పాఠశాలలను ప్రయివేట్ పాఠశాలతో పోటీ పడేలా అభివృద్ధి చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయడాన్ని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వయో వృద్ధుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 1వ తేది ఆదివారం వస్తే ఒకరోజు ముందే పెన్షన్ పంపిణి చేస్తున్నామన్నారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు. అన్నదాత సుఖీభవతో పాటు ఆగస్టు 15 నుంచి మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకార్యం కల్పిస్తున్నామన్నారు. త్వరలో పేదలకు ఇళ్ళు, ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. స్థానిక నాయకులు ఇంటింటికి తిరిగి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు ప్రజలకు తెలియచేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ, బిజెపి నాయకులు ఎంపీటీసీ వినయ్ నారాయణ, మహేంద్ర, ఓడ పెంచలయ్య, మినగల్లు సర్పంచ్ పూజిత, స్థానిక నాయకులు రాము, కోటంరెడ్డి శిరీష, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు, టిడిపి బూత్ కమిటి కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో ఒక్కొక్కటిగా బయటపడుతున్న రియల్ మోసాలు

*(మొదటి పేజీ తరువాయి)*

'సూర్య' ప్రతినిధితో మాట్లాడారు. ఉన్నతాధికారులు ఫిర్యాదు చేస్తే ఆ అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్న కాంట్రాక్టర్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఇలాంటి మోసపూరితమైన మాటలు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులపై సివిల్, క్రిమినల్ కేసులు నమోదు చేస్తే.. ఇలాంటి ఘటనలు పునరావృతం కావని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## 'స్మార్ట్ స్ట్రీట్ బజార్' ప్రాజెక్టును వేగవంతం చేయండి

*(మొదటి పేజీ తరువాయి)*

ఆలోచనలతో రూపొందుతున్న స్మార్ట్ స్ట్రీట్ బజార్ పైలెట్ ప్రాజెక్టును అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, ఈఈ రహంతు జానీ, డిఈ రఘురాం పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ఉద్యోగాలకై దరఖాస్తులు చేయండి



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాసదన్‌లో ఉన్న శాశ్వత లోక్‌అదాలత్ కార్యాలయంలో ఉద్యోగాలకై దరఖాస్తులు చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా జడ్జి జి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. శాశ్వత లోక్ అదాలత్ ఆఫీస్ సబార్డినేట్ పోస్ట్1 ఉందని, ఈ పోస్టు ఔట్సోర్సింగ్ విధానంతో భర్తీ చేయబడుతుందని, వేతనం 15 వేలు రూపాయలుగా నిర్ణయించినట్లు ఆ ప్రకటనలో తెలిపారు. శాశ్వత లోక్‌అదాలత్‌లో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగు లకు రెండు పోస్టులు కేటాయించారు, 65 సంవత్సరాల వయస్సు లోబ డిన వారు అర్హులు. ఒక సిట్టింగ్‌కు 2500 రూపాయలు గౌరవ వేతనం చెల్లిస్తారు. ఉత్సాహం గల అభ్యర్థులు ఈ పోస్టులకు ఈనెల 31 సాయం త్రం 5 గంటల లోపల జిల్లా కోర్టు కాంపౌండ్ నెల్లూరు అడ్రస్సుతో దరఖాస్తులు పంపాలని ఆ ప్రకటనలో కోరారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే కోర్టు ఆవరణలోని లోక్ అదాలత్ కార్యాలయంలో సంప్రదించవచ్చని న్యాయమూర్తి సూచించారు.

## ల్యాబ్‌లలో సేవల రేట్లును నోటీసు బోర్డులో ప్రకటించాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని ప్రైవేట్ ఆస్పత్రులు, క్లినిక్స్, డయాగ్నస్టిక్ సెంటర్లు, ల్యాబ్ లు నిర్వహించే ప్రతి ఒక్కరు ప్రజలకు తెలిసే విధంగా సేవల రేట్ల వివరాలను నోటీసు బోర్డులలో తప్పక పెట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సుజాత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం, 2002 రూల్, 2007(9) ప్రకారం ప్రతి ప్రైవేట్ ఆస్పత్రి, క్లినిక్స్, డయాగ్నోస్టిక్ సెంటర్స్, ల్యాబ్‌లలో ఆ సంస్థ వారు అందించే ప్రతి రకమైన సేవకు వసూలు చేసే రేట్లు వివరాలను స్థానిక ఆంగ్ల భాషలలో రోగుల ప్రయోజనం కోసం రిసెప్షన్ కౌంటర్‌లో కనిపించే విధంగా రేట్లు వివరాలు ప్రదర్శించాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. కనీస సేవల జాబితాను ఆంధ్రప్రదేశ్ అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్ మెంట్ చట్టం, 2002లో పొందుపరచిన అనుబంధం-3 ప్రకారం రేట్ బోర్డును ప్రైవేట్ ఆస్పత్రి, క్లినిక్స్, డయాగ్నోస్టిక్ సెంటర్స్, ల్యాబ్‌ల యజమాన్యం వారు ఏర్పాటు చేయవలసినదిగా ఆదేశించారు. మేనేజ్మెంట్ వారు ప్రతి సంవత్సరం జూలై 1వ తేదిన సేవల రేట్‌లలో సవరణలు ఉంటే సరి చేసి, ఆ జాబితాను రిసెప్షన్ కౌంటర్‌లో ప్రదర్శించి ఒక ప్రతిని రేట్ బోర్డును ఫోటో తీసి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. డెమో ఎన్ఎల్ఆర్09 ఏయాహు. కామ్‌కి మెయిల్ చేయవలసిందిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఆదేశించారు. ఈ ప్రక్రియ మొత్తం వారంలోపు పూర్తి చేయవలసినదిగా, గడువులోపు వివరాలు పంపని వారిపై ఆంధ్రప్రదేశ్ అల్లోపతిక్ ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం, 2002 రూల్, 2007(9) ప్రకారం తగు చర్యలు తీసుకోబడుతుందని యజమాన్యం వారిని హెచ్చరించారు.

# ఏబీఏపీ జాతీయ కార్యవర్గ సభ్యుని రంగరాజు గురుస్వామి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ జాతీయ కార్యవర్గ జనరల్ బాడీ సమావేశం, ఎన్నికలు నిర్వహణలో భాగంగా వరలక్ష్మి ఫంక్షన్ హాల్, పెరుగట్టూరు, తిరువణ్ణామలై నందు 20వ తేదీన జరిగింది. ఈ కార్యక్రమానికి ఏబీఏపి నేషనల్ ప్రెసిడెంట్ అయ్యప్పదాస్, చైర్మన్, ట్రస్టీ ఫౌండర్ పి.ఎన్.కె మీనన్ ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించారు. ఈ జాతీయ ఎన్నికలలో జాతీయ విభాగం ఎలెక్షన్ ఆఫీసర్ వెంకటేశం, అబ్జర్వర్‌గా రచర్ల రామేశ్ వ్యవహరించారు. అలాగే ఈ జాతీయ ప్యానల్‌లో నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నెల్లూరు జిల్లా వాసి నక్కా రంగరాజుని జరిగిన ఎన్నికలో ఏకగ్రీవంగా ప్రకటించారు. రంగరాజుని రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్ శంకరాచార్యులు, రాష్ట్ర కార్యదర్శి జయచంద్ర, ఉపాధ్యక్షులు కె.మాల్యాద్రి, నెల్లూరు జిల్లా అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, సెక్రటరీ జి.చిరంజీవి, నెల్లూరు జిల్లా ఏబీఏపి సభ్యులు అభినందనలు తెలియజేశారు. అనంతరం రంగరాజు మాట్లాడుతూ.. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా సిబ్బందికి తన కృతజ్ఞతలు తెలియజేశారు. నూతనంగా ఎన్నిక అయిన ఏబీఏపి జాతీయ కమిటీ అద్యక్షులు అయ్యప్ప దాస్, కార్యదర్శి తిరుమలరావుకి, కోశాధికారి వంశీకృష్ణకి అదేవిధంగా ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు శంకరాచార్యులుకి తనవంతుగా మెరుగైనసేవలు అందించగలని ఏబిఏపి



మరింతగా ముందుకు తీసుకువెళ్ళడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. 300 మందికి పైగా ఐదు రాష్ట్రల నుండి ఏబిఏపి సభ్యులు, గురుస్వాములు శబరిమల, మాలికాపురం మాజీ మేల్ శాంతులు దామోదరం పొట్టి, రిజికుమార్ నంబూద్రి పాల్గొన్నారు. అనంతరం ఆహ్వానితులకి దుస్సలువాతో సన్మానం ఘనంగా జరిగింది. ట్రస్టీ మెంబర్ శరవణన్, తమిళనాడు ఏబిఏపి జోనల్ ఉపాధ్యక్షులు వెంకటేశన్, తిరువణ్ణామలై ఏబిఏపి సభ్యులు కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు.

## అభివృద్ధి కార్యచరణపై సమీక్ష



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా మాలేపాటి సుబ్బానాయుడు బాధ్యతలు చేపట్టిన రెండు నెలల కాలంలో తను జరిపిన అభివృద్ధి కార్యచరణపై సోమవారం కార్యాలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఈ సమావేశంలో జరగబోయే అభివృద్ధి గురించి రైతులకు ఏ విధంగా రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందో, ప్రణాళికను రూపొందిస్తుందో అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం రాబోవు కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

# కొనసాగుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమ్మె



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో మున్సిపల్ కార్మికుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం ఆమోదించాలంటూ సిఐటియు అనుబంధ మున్సిపల్ ఉద్యోగుల, కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన సమ్మె సోమవారానికి ఐదవరోజుకు చేరుకొని కొనసాగుతుంది. వారంతా మున్సిపల్ కార్యాలయం ఎదుట స్థానిక సిఐటియు, సిపిఎం, అనుబంధ మున్సిపల్ కార్మికుల సంఘ నాయకులతో కలిసి శిబిరంలో బైఠాయించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలపట్ల నిర్లక్ష్యంగా ఉందని విమర్శించారు. నాలుగురోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం అత్యంత విచారకరమన్నారు. కొంతకాలంగా తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ ఇంజనీరింగ్‌విభాగం ఉద్యోగులు, కార్మికులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోనందున తాము కూడా ఆత్మకూరులో సమ్మెకు నిర్ణయించామన్నారు. జివోనెంబర్ 36ప్రకారం మున్సిపల్ కార్మికులకు ఇచ్చే 21వేలరూపాయల వేతనం ఇంజనీరింగ్ కార్మికులకు కూడా ఇవ్వాలని, కాంట్రాక్ట్ కార్మికుల ఉద్యోగవిరమణ వయోపరిమితి 60నుండి62 సంవత్సరాలకు పెంచాలని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ కార్మికులు వీధిదీపాలు, వాటర్‌సరఫరా, పబ్లిక్‌హెల్త్ విభాగాల్లో పనిచేస్తున్నారని, వారు సమ్మె చేస్తే ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. మున్సిపల్ శాఖామంత్రి పొంగూరు నారాయణ చొరవతీసుకోవాలని వారు కోరారు. ఎలాంటి షరుతులు లేకుండా ప్రభుత్వసంక్షేమపథకాలను కార్మికులకు వర్తింపజేయాలని, 17రోజుల సమ్మె కాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్‌బెనిఫిట్స్, ఎక్స్‌గ్రేషియా 5లక్షలనుండి 7లక్షలకు పెంపు, తదితర హామీల జివోను విడుదలచేయాలని వారు కోరారు. చట్టబద్దమైన సెలవులు అమలు చేయాలని, ఎన్ఎంఆర్, బదిలీ, కోవిడ్, క్లాబ్‌డ్రేవర్లకు జివో 36ప్రకారం జీతాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకుడు జి.వి.శివప్రసాద్, పట్టణ సిపిఎం కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, కొండమూరు హజరత్తయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ షేక్ సంధాని, మున్సిపల్ కార్మికనాయకులు జి.నాగేంద్ర, గురవయ్య, దేవరపాటి చిన్నబాబు, రిజ్వాన్, ఇంజనీరింగ్ ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగంలో లేని చేతిపంపు

● పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారులు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలం, మర్లపూడి పంచాయతీ లోని ఎగువ మర్లపూడి దళిత వాడ కాలనీలో ఏడాది నుండి చేతి పంపు బోరు మరమ్మత్తులకు గురి కావడంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. మంచినీటికి ఇబ్బందులు తలెత్తినప్పుడు చేతి పంపు బోర్లే ఆధారమని అధికారులు స్పందించి బోర్‌కు మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని స్థానిక గ్రామస్థులు కోరుతున్నారు.

అక్రమణలు తొలగించి..

# హద్దులు చూపించాలని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం తమకు మంజూరు చేసిన ఇంటి నివేశన స్థలాలను ఆక్రమించి అక్రమంగా జామాయిల్ సాగు చేశారని, వాటిని తొలగించి తమకు హద్దులు చూపించాలని సోమవారం పలువురు లబ్దిదారులు టీడీపీ రాష్ట్ర మైనారిటీ నాయకుడు షేక్ రియాజ్ ఆధ్వర్యంలో తహసీల్దారు ఎల్.రామ్మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శ కాలనీ లేఅవుట్లో 1225 సర్వే నెంబర్లో సుమారు 40 మంది పేదలకు ప్రభుత్వం ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేసిందన్నారు. అయితే ఆ స్థలాన్ని ఓ వ్యక్తి అ క్రమించి చుట్టూరా కంచె వేసి జామాయిల్ సాగు చేశాడన్నారు. వాటిని తొలగించి, అక్రమించిన వ్యక్తిపై చర్యలు చేపట్టాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు హద్దులు చూపితే తాము నివాసాలు ఏర్పాటు చేసుకొంటామన్నారు. స్పందించిన తహసీల్దారు పరిశీలించి న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

# అన్ని వర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం పాలన అందిస్తుందని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని చాకలికొండ పంచాయితీ పరిధిలో వానలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్షంలో తడుస్తూ, పంచాయతీ పరిధిలోని బత్తిన వారి పల్లి, చాకలి కొండ, పోలి నాయుడు పల్లి, గోళ్ళ వారి పల్లె గ్రామాలలో గడపగడపకు తిరిగి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. సూపర్ సిక్స్ పథకాలైన ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తదితర పథకాల గురించి వివరించారు. గ్రామాలలోని మహిళలు జడివానలోనూ ఎమ్మెల్యేకి స్వాగతం పలుకుతూ అభివాదం చేశారు. చంద్రన్న పాలనలో చల్లగా



ఉన్నామని అన్ని పథకాలు అందుతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. మండల నాయకత్వంలో క్లస్టర్ యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్ల సారథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు, గణపం సుదర్శన్ రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, కూనల వెంకటేశ్వర్లు, కాకర్ల హుస్సేన్ నాయుడు, బత్తిన వెంకటేశ్వర్లు, గడ్డం రమణారెడ్డి, దిండు వీర నారాయణ, పొన్నం కేశవ నారాయణ, ఉప్పిరెట్ల వెంకటేశ్వర్లు, దిండు మహేష్, బోడిపూడి రత్నమ్మ, బోడిపూడి భద్రయ్య, కాకర్ల మాలకొండయ్య, తలపునేని వెంగయ్య, నాగరాజు, తోడేందుల బసవయ్య, గోపాల్ తదితరులు ఉన్నారు.

# సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వండి

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల పంచాయతీ మట్టెం పాడు గ్రామం సర్వేనెంబర్ 3లో 110 ఎకరాలను గత 35 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న 28 మంది పేదలకు పట్టాలు ఇవ్వాలని, ఎలాంటి హక్కులు లేకుండా గ్రామంలోకి పోయే దారితో సహా 30 ఎకరాలను ఆక్రమించి టెంకాయ మొక్కలను నాటుతున్న భూకబ్జాదారుడైన రాచ మల్లు రమేష్‌ను ఖాళీ చేయించాలని కోరుతూ సిపిఎం నెల్లూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆలూరు తిరుపాలు, రూరల్ మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్‌లు మాట్లాడుతూ.. గ్రామంలో 145 సెక్షన్ అమలులో ఉన్నప్పటికీ రెవెన్యూ అధికారులకు తెలియజేసినప్పటికీ ఎవ్వరిని లెక్క చేయకుండా 30 ఎకరాలలో టెంకాయ మొక్కలు నాటుతున్నప్పటికీ ఇతనిపై ఎలాంటి




చర్య లేకపోవడం విడ్డూరంగా ఉందని ఇప్పటికైనా రెవెన్యూ పోలీస్ యంత్రాంగం స్పందించి ఇతనీని వెంటనే ఖాళీ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నెల్లూరు మండల కమిటీ సభ్యులు గుడి రవీంద్ర శ్రీపతి దయాకర్ గ్రామస్తులు ఎన్వి రమణయ్య, పొట్టేళ్ల దయాకర్, పెంచలయ్య, కవిలి సురేష్ ఎస్ కే మా భాష ఆధిప రెడ్డి దాసరి సుమన్ గుంజి వెంకటరాయలు దాసరి కృష్ణ వేణి కడింపాటి హరి జయ లక్ష్మమ్మ దువ్వూరు బుజ్జమ్మ కత్తి జయమ్మ పలిగిల శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కామాక్షి తాయికి సారె సమర్పించిన శృతి రెడ్డి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడలో వెలసియున్న ప్రసిద్ధి చెందిన శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానాన్ని సందర్శించిన శ్రీ భ్రమరాంబిక సేవాసమితి నెల్లూరు సేవా బృందం ఆధ్వర్యంలో సోమవారం నాడు శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ఆషాఢమాస సారె సమర్పించారు. ప్రత్యేక అతిథిగాసోమిరెడ్డి శృతి రెడ్డివిచ్చేసి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ఆషాడ మాస సారె సమర్పించారు. అధిక సంఖ్యలో మహిళలు కోలాటాలు, మేళతాళాలతో ఊరేగింపుగా విచ్చేసి శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ఆషాడం సారె సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూల అలంకరణ చేసి శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల, నెల్లూరు, ఒంగోలు, కావలి, టంగుటూరు, సూళ్లూరుపేట తదితర ప్రాంతాల నుండి సుమారు 500మంది సేవా బృంద సభ్యులు పాల్గొన్నారు. దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణ అధికారి అరవ భూమి వెంకట శ్రీనివాసులురెడ్డి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శ్రీవార్ల దర్శన క్యూలైన్ ఏర్పాట్లు ఉచిత ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# రహదారి భద్రతపై స్పెషల్ డ్రైవ్ : ఎస్ఐ సయ్యద్ లతీ ఫున్నిసా

**జలదంకి, మేజర్‌న్యూస్ :** రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, తరచుగా స్పెషల్ డ్రైవ్‌లను జలదంకి ఎస్ఐ సయ్యద్ లతీ ఫున్నిసా నిర్వహిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, ట్రాఫిక్ నిబంధనలను పటిష్టంగా అమలు చేయడం, ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ డ్రైవ్‌ల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మండలంలో ఇటీవల జరిగిన కొన్ని రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నారు. డ్రంకన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులపై వాహనాల వేగాన్ని పర్యవేక్షిస్తున్నారు. నిర్ణీత వేగ పరిమితిని మించిన వారిపై చలాన్లు విధిస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చూస్తున్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారికి జరిమానాలు విధిస్తున్నారు. కార్లలో ప్రయాణించే డ్రైవర్లు, ముందు సీటులో కూర్చునే వారు సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరి. దీనిపై కూడా పోలీసులు తనిఖీలు చేస్తున్నారు. వాహనాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేస్తున్నారు. వస్తువులు లేదా ప్రయాణికులను మోసుకెళ్లే వాహనాలు అధిక లోడుతో వెళ్లకుండా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా లారీలు, ఇతర వాహనాల్లో అధిక లోడు, కూలీలను టాప్ మీద ఎక్కించుకోవడం వల్ల ప్రమాదాలకు దారితీస్తుందని పోలీసులు హెచ్చరిస్తున్నారు. మైనర్లు వాహనాలు నడపకుండా నిరోధించడానికి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటున్నారు. ఈ డ్రైవ్‌ల ద్వారా ప్రమాదాలను తగ్గించి, ప్రాణనష్టాన్ని నివారించడమే పోలీసుల



ప్రధాన లక్ష్యం. రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రతి ఒక్కరూ తమను తాము మరియు ఇతరులను కాపాడుకోవచ్చు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ పెట్టుకోవడం, వేగ పరిమితిని పాటించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి నిబంధనలు కేవలం జరిమానాల కోసం కాదని, ప్రాణాలను కాపాడటం కోసమని గుర్తుచేశారు. రహదారులపై ప్రయాణించేటప్పుడు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని సూచించారు. రహదారి భద్రతను పెంపొందించడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని ఏదైనా ప్రమాదకరమైన పరిస్థితిని గమనించినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## నేటి నుండి రూరల్ మండలంలో రెవెన్యూ సదస్సులు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల రెవెన్యూ అధికారి కార్యాలయంలో మండల తహశీల్దార్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ మండలంలో 18 గ్రామాలలో భూ సమస్యలకు పరిష్కార మార్గం చూపే విధంగా రెవిన్యూ సదస్సులను జులై 22 నుండి ఆగస్టు 2 వరకు ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ఒక పంచాయతీ, మధ్యాహ్నం 2 గంటల నుండి మరొక పంచాయతీలో భూ సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు. అదేవిధంగా మంగళవారం నాడు గొల్ల కందుకూరు–సజ్జాపురం, 23వ తేదీ కొత్త వెల్లంటి, పాత వెల్లంటి, 24వ తేది కందమూరు, ఉప్పుటూరు, 25వ తేది సౌత్ మోపూర్, మొగళ్లపాలెం, 26వ తేది ములుముడి, కొమ్మరపూడి, 29వ తేది దేవరపాలెం, కొండ్లపూడి, 30వ తేది ఆమంచర్ల, దొంతాలి, 31వ తేది కాకుపల్లి బిట్–1, కాకుపల్లి బిట్ –2 (మాదరాజు గూడూరు) ఆగస్టు 1 తేదీ పెనుబర్తి, కలివేలపాలెం, ఆగస్టు 2వ తేదీ పొట్టే పాలెం పంచాయతీల్లో జరిగే రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## తల్లిదండ్రుల జ్ఞాపకంగా.. మొక్కలు నాటే కార్యక్రమం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం నాగులవరంలో వెలసి ఉన్న గంగాపార్వతి సమేత నాగలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఏనుగుల డేనియల్ రెడ్డి శ్రీదేవమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు ఉసిరిక, నేరేడు, ఎర్రచందనం మొక్కలను ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం అందచేశారు. ఆలయ ప్రాంగణంలో ఉసిరిక, నేరేడు మొక్కలకు పూజల అనంతరం మహిళలచే నాటించారు. స్వామి వారి కోనేటికి మూడు దిక్కుల ఎర్రచందనం మొక్కలను గ్రామ పెద్దలు కాంద్ర సుబ్బానాయుడు, రఘురామ్ నాయుడు, మల్లికార్జున నాయుడు, బీజేపీ మండల అధ్యక్షులు వీరాల శ్రీనివాసులు యాదవ్ చేతుల మీదుగా కమిటీసభ్యులు నాటించారు. సతీష్ నాయుడు, మహేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో శివభక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంగా మారిన గుంత

▶ పట్టించుకోని పంచాయతీ పాలకులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు లోని సబ్ స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారి లో పైపులైన్లు మరమ్మత్తుల కోసం ప్రమాదకరంగా మారింది అటువైపుగా ఉన్న నివాసాలకు వెళ్లే మార్గం లేక తీవ్ర అసౌకర్యాన్ని గురవుతున్నారు పంచాయతీ పాలకులకు చెప్పిన పట్టించుకోవడంలేదని ఆ ప్రాంత నివాసులు వాపోవుచున్నారు ఇటీవల బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా చేపట్టిన పనుల్లో నిజాయితీ పైప్ లైన్ పగిలిపోవడంతో పంచాయితీ అధికారులు స్పందించి పగిలిన పైపులు సరి చేశారే కానీ గుంటను పోల్చకపోవడంతో అటుగా వెళ్లేందుకు ఆ ప్రాంత వాసులకు ఇబ్బందికరంగా తయారయింది. నీరు నిలువ ఉండడంతో దోమల వృత్తి అవుతున్నందున అనారోగ్య పరిస్థితిలో ఏర్పడే సూచనలు ఉన్నాయి. అంతేకాకుండా త్రాగునీరు కూడా కలుషితమయ్యే అవకాశం ఉందని ఆ ప్రాంతవాసులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు ఆ ప్రాంత వాసులకు ఏదైనా ఇబ్బందికర పరిస్థితి ఏర్పడితే వచ్చేందుకు వీలు లేక పోతుంది కనీసం ద్విచక్ర వాహనం కూడా వెళ్లే పరిస్థితి లేదు కనుక ఇప్పటికైనను ఉన్నతాధికారులైన పరిస్థితిని పరిశీలించి గుంతలు పూజించి రహదారి సౌకర్యం కల్పించాల్సిందిగా కోరారు.

# రసాయన ఎరువులొద్దు సేంద్రియ ఎరువులు ముద్దు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు శ్రీ శక్తి భవనంలో సోమవారం ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలు, ఆకుకూరలను యూనిట్ ఇంచార్జ్ బాలకిషోర్, ఖాదర్పూర్ ఎస్సిఆర్పి నవ్య, బ్రాహ్మణపల్లి ఐసిఆర్పి వెంకట సుధా ఆధ్వర్యంలో తోటకూర పాలకూర, గోగాకు, వంకాయలు, మునగాకు, శివశక్తి భవనంలో అమ్మడం జరిగింది. ఈ సందర్భంగా యూనిట్ ఇంచార్జ్ బాలకిషోర్ మాట్లాడుతూ.. పకృతి వ్యవసాయంలో పండించిన కూరగాయలు తినడం మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని ఆయన అన్నారు. మీరు కూడా ప్రతి ఒక్కరు మీ ఇల్లు ఆవరణంలో కాళీ ప్రదేశం ఉంటే కూరగాయ విత్తనాలు గోవాకు తోటకూర పెంచుకుంటే మంచి ఆహారాన్ని పొందచ్చని డబ్బులు ఆదా చేయొచ్చని ఆయన అన్నారు. ఉపాధి హామీ పథకం ఏపీఓ వెంకటనారాయణ మాట్లాడుతూ.. గత సోమవారం కూడా శ్రీ శక్తి భవనంలో కొనుక్కొని తీసుకోవడం జరిగింది. అంగట్లో కూరగాయలకి తేడా ఉందని రుచికరంగా ఉందని, ఈ విధంగా మనం ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చని మా పథకం ద్వారా కూడా ప్రతి ఒక్క కూలీకి మేము కూడా చెప్పే కార్యక్రమం తీసుకొస్తామని ఎరువులతో కూరగాయలు పండించుకోండి గత వారం కూడా మేము చెప్పడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బుజ్జమ్మ, వెలుగు సిబ్బంది, పకృతి వ్యవసాయం సిబ్బంది ఉపాధి హామీ పథకం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చుక్కల భూమి నుండి విడుదల చేయాలని వినతి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని కచ్చరమెట్ట ప్రాంతంలో కొన్ని సర్వే నెంబర్లకు సంబంధించిన ఇళ్ల స్థలాలు చుక్కల భూమి అని రిజిస్ట్రేషన్ కాకపోవడంతో ఆ ప్రాంతం వారు అనేకమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు అక్కడ నివసించేవారు. బిడ్డల చదువుకి, వారి బిడ్డల వివాహాలకు ఆర్థికంగా అవసరమయ్యే నగదును కావాలంటే ఆ గృహాలు అమ్ముకోవాలి కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఆ గృహాలు చుక్కల భూముల్లో ఉన్నాయంటూ సంబంధిత అధికారులు చెప్పడం తో అక్కడ ప్రాంత ప్రజలు టిడిపి నాయకులు దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా శ్రవణ్ కుమార్‌ను కలిసి సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. అనంతరం డి.రతన్‌ప్రసాద్ మాట్లాడుతూ.. ఇక్కడ సుమారుగా 70 సంవత్సరాల నుండి నివసిస్తున్నామని, 2016 వరకు మా భూములకు రిజిస్ట్రేషన్ జరగడమేకాక బ్యాంకు నుండి రుణాలు కూడా తీసుకున్నామని తెలిపారు. కానీ 2016 నుండి 2023వ సంవత్సరం వరకు చుక్కల భూమి అని రిజిస్ట్రేషన్ కాకపోవడంతో మానసికంగా మా కుటుంబాలు చాలా కష్టనష్టాలు ఎదుర్కొంటున్నామని,మా తల్లిదండ్రులైన పెద్దలు వారి ఆరోగ్యం సరిగా లేక వైద్యం కోసం అవసరమై అమ్ముకోలేక రుణాలు పొందలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం వారు భూ సమస్యను తీర్చాలని కోరారు. అనంతరం సానుకూలంగా స్పందించిన తాసిల్దార్ శ్రావణ్ కుమార్ వీలైనంత త్వరలో ఉన్నత అధికారులకు నివేదికను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈదురు జైపాల్ ఇమ్మానియేల్, తాచిపూడి ప్రసాద్, కొణిదల మార్క్, సూరిపాగ సందేశ్, తాటిపర్తి ప్రసాద్, శాలెం రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ



**కలువాయి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బివిఎన్ఆర్ జడ్పీహెచ్ఎస్ కలువాయి పాఠశాల నందు దివ్యాంగుల విద్యార్థులకు ఏఎల్ఐఎంసిఓ (ఆర్టిఫిసియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) సమగ్ర శిక్ష వారి తరుపున ఉపకరణాలు మండల విద్యాశాఖ అధికారి2 జి.శేషగిరిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్డి అబ్బాస్ అలీ, ప్రత్యేక ఉపాధ్యాయురాలు ప్రసన్న లక్ష్మి చేతుల మీదుగా కట్టరుతుగ్రీసు అనే మానసిక వికలాత్వం కలిగిన బాలికకు ఎంఆర్ కిట్ 3ను అందజేశారు. మండల విద్యాశాఖ అధికారి శేషగిరిరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్బాస్ అలీ మాట్లాడుతూ.. ఈ బోధనోపకరణాలు ఉపయోగించి విద్యార్థులు సులభంగా అభ్యసనను నేర్చుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఇటువంటి విద్యార్థులను మండలంలో ఎక్కడ ఉన్నా పాఠశాలలో చేర్పించుకోవాలని ఐఈఆర్టీలకు తెలియజేశారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చల్ల మల్లికార్జున్ రెడ్డి, బి,శ్రీనివాసులు, సిఆర్ఎంటి కె.మహేష్, ఐఈఆర్‌టిలు భానుప్రియ, విశ్వ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిన్న పిల్లలకు ఉచిత వైద్య శిబిరం




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో కురిటి సమస్త ఆధ్వర్యంలో చుట్టుపక్క గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద చిన్న పిల్లలకు కోరిడ్ సంస్థ సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. చిన్న పిల్లల డాక్టర్లచే పరీక్షలు చేయించారు. అనారోగ్యంగా ఉన్న బిడ్డలను ఉచితంగా మందులు పంపిణీ చేసి ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని తల్లిదండ్రులకు సూచనలు సలహాలు చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ, కురిట్ సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమంలో కూడా ఎన్నో నిర్వహించారని ఇటువంటి కార్యక్రమాలు చేయడం ఆ సమస్త వ్యవస్థాపన రావేల జైపాల్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొరిడ్ సంస్థ సూపర్వైజర్ దంతం సునీల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా వింజమూరులోని సూరం బజార్ వెలమ బజార్ కాపు వీధి ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఇంటింటి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ప్రవల్ పాలనలో సంవత్సరం రోజులుగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను అదేవిధంగా సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి వింజమూరు మండల కో కన్వీనర్ మంచాల శ్రీనివాస్‌నాయుడు వింజమూర్ టిడిపి ప్రధాన కార్యదర్శి చల్ల శ్రీనివాస్ యాదవ్, చేబ్రోలు వసంతరావు పాములపాటి మల్యాద్రి కొండపల్లి వెంకటేశ్వర్లు మాభాష దుద్దుగుంట శ్రీనివాస్‌రెడ్డి భాష్యం ఎరుకల నాయుడు బాదుల్లా పాల్గొన్నారు.

## అందుబాటులో పచ్చి రొట్ట విత్తనాలు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని రైతులకు జీలగలు 120 క్వింటాళ్లు, పిల్లి పెసర 25 క్వింటాళ్లు, జనములు 5 క్వింటాళ్లు అన్ని రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారిని కవిత సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పచ్చి రొట్ట పైర్లు వేసి నందువలన భూసారం పెరిగి ఎరువులు ఖర్చు తగ్గించుకోవచ్చునని, కావున ప్రధాన పంట కంటే ముందుగా ఈ విత్తనాలు వేసి పూత దశలో భూమిలో కలియదున్నాలన్నారు. వీటి ద్వారా ప్రధాన పంటకి కావలసిన నత్రజని భాస్వరం భూమిలో ఉండి ప్రధాన పంటకి అందిస్తుంది కాబట్టి మనము వేసే ఎరువులను ఖర్చు తగ్గించుకోవచ్చునని ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. ఫలితంగా రైతు చెల్లించవలసిన మొత్తం జిలుగులు రూ.61.5/కేజీ, పిల్లి పెసర రూ.72/కేజీ, జనుము రూ.55/కేజీ చెల్లించాల్సిన అవసరం ఉందన్నారు.

### పారిశుద్ధ్య లోపం వల్ల..

## భయాందోళనకు గురవుతున్న ప్రజలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలలోని చాగణం పంచాయతీ పరిధిలో పారిశుధ్యం లోపించడంతో ఆ కాలనీ వాసులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కాలనిలో రోడ్లపైనే మురికినీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మురికి కాలువలో పూడిక తీయకపోవడంతోనే, కాలువ నిండి పారుతున్నట్లుగా స్థానికులు తెలిపారు. ఇది మెయిన్ రోడ్లు మరి దుర్గాతనంగా తయారయ్యి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని స్థానిక గ్రామ ప్రజలు తెలియజేశారు. వర్షం వస్తే మరింత ఇబ్బందిగా తయారవుతుందని కనీసం పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం చేశారు. మురికి నీరు ఎక్కడికక్కడ ఆగిపోవడంతో దుర్గంధం వాసనను భరించలేకపోతున్నామన్నారు. కనీసం బ్లీచింగ్ చేసే పాపాన పోలేదని, ఇక్కడ పారిశుధ్యం లోపించడంతో దోమల సమస్య ఎక్కువగా ఉందన్నారు. ప్రజలు తరచుగా వ్యాధుల బారిన పడుతున్నాగాని, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. వెంటనే చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలు కాపాడాలని స్థానికులు తమ ఆగ్రహం వ్యక్తపరిచారు

# పీ-4తో పేదలు అభివృద్ధి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పీ-4తో పేదలు అభివృద్ధి చెందుతారని ముత్తుకూరు గ్రామపంచాయతీ అధికారులు అన్నారు. సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈ కార్యక్రమంపై గ్రామ సభ జరిగింది. స్థానిక సర్పంచి లక్ష్మి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. విస్తరణ అధికారి హేమంత్, పంచాయతీ సెక్రెటరీ శిఖామణి, సిబ్బంది గ్రామస్తులు హాజరు కావడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధికారులు మాట్లాడారు. గ్రామంలో పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించి అటువంటి వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు సాయం చేసే విధంగా ఉన్నత స్థాయిలో ఉన్నటు వంటి కుటుంబాలు ముందుకు వచ్చి పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని అధికారులు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ అజెండాగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని అధికారులు తెలియజేశారు. దాతలు ముందుకు రావాలన్నారు. ఇదిలా ఉండగా ఈ కార్యక్రమానికి సర్పంచ్ తప్ప మిగతా ప్రజాప్రతినిధులు హాజరు కాలేదు. పేదల కుటుంబాలను దత్తత తీసుకునే క్రమంలో ఎవరు కూడా ముందుకు రాకపోవడం విశేషం. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ సరఫరా పగడ్బందీగా నిర్వహించండి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల రేషన్ డీలర్లకు మీటింగ్ నిర్వ హించడం జరిగింది. ఈ కార్య క్రమంలో నెల్లూరు రూరల్ మండల సివిల్ సప్లై డీటీ షైక్. జమీర్ భాష మాట్లాడుతూ.. 65 నిండిన వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే రేషన్ సరఫరా పగడ్బందీగా నిర్వహించాలని రేషన్ డీలర్లకు తగు సూచ నలు జారీ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ సరుకులు పంపిణీ చేయాలని తెలియజే యడం జరిగింది. అలాగే రేషన్ డీలర్లు నిబంధనలు అతిక్రమించిన వారి పై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వర్లు, రేషన్ డీలర్లు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికలావాదేవీలపట్ల అప్రమత్తంగా ఉండాలి : సీఐ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** సర్కిల్ పరిధిలో ఆర్థికలావాదేవీలపట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు సిఐ జి.గంగాధర్ కోరారు. తరచూ జరుగుతున్న కొన్ని నేరాల దృష్ట్యా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఆస్తుల కొనుగోళ్ళు, అమ్మకాలు, ఇతర ఆర్థికలావాదేవీల సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని, నగదును జాగ్రత్తగా ఉంచుకోవాలని, నగదు బదలాయింపు అంశంలో కూడా జాగ్రత్తగా ఉండాలని సిఐ గంగాధర్ కోరారు. జిల్లా పరిధిలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలతో అందరూ తగు జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నామన్నారు. బ్యాంకుల నుండి, ఇతర ప్రాంతాలనుండి నగదును తీసుకెళ్ళే సమయంలో క్రొత్త వ్యక్తుల కదలికలను గమనించాలని ఆయన సూచించారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గంగాధర్ కోరారు. రద్దీ ప్రాంతాల్లో తమ విలువైన నగదు, ఆభరణాలను అత్యంత జాగ్రత్తగా ఉంచుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



చేజర్ల, మేజర్‌న్యూస్ : చేజర్ల మండలంలోని యూటీఎఫ్ యూనియన్ నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం మొదలుపెట్టారు. మొదటిరోజు సభ్యత్వ ప్రచారంలో మాముడూరు, తూర్పుపల్లి, ఎన్వి కండ్రిక ఉన్నత పాఠశాలలతో పాటు మరో 23 ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కలిసి వారిచే సభ్యత్వం నమోదు చేయించారు.యు టి ఎఫ్ నాయకులు మాట్లాడుతూ.. చేజర్ల మండలంలోనే గాక జిల్లా, రాష్ట్రస్థాయిలో అత్యధిక సభ్యత్వం కలిగిన సంఘం యూటీఎఫ్ మాత్రమేనని, ఉపాధ్యాయులకు అవసరమైన సేవలను అందించుటలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఎప్పుడూ అగ్రభాగాన ఉంటుందని, ఏ సమస్య అయినా యూనియన్ దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాగినేని రమణయ్య,మండల నాయకులు ఆర్. వెంకట కృష్ణారెడ్డి, రవిబాబు, సుబ్రమణ్యం, సునీల్, మస్తాన్ భాష, సాదిక్, చిట్టిబాబు, మాధవ మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. సభ్యత్వం నమోదు చేసిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులందరికీ యుటిఎఫ్ చేజర్ల మండలశాఖ పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.

# నిత్యవసర వస్తువులు పంపిణీ




**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం తాళ్లపాలెం ఆశా నికేతన్‌లో పనిచేస్తున్న వారికి సోమవారం ఏఐబిఈఏ 75వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జీవిత బీమా సంస్థ బ్రాంచ్ ఉద్యోగు లైన కావలి బ్రాంచ్ మేనేజర్ ఏ.బాలాజీ బాబు ఐసీఈయు అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ ఫణీంద్ర కుమార్, బి.సాయినాథ్ సింగ్, ఆశా నికేతన్ సభ్యులు జషింత పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు త్రాగునీటి సౌకర్యం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం చంద్ర పడియా గ్రామ నివాసి దొరస్వామి నాయుడు ఆ గ్రామ పశువులకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు పూనుకున్నాడు తమ సొంత నిధులను హెచ్చించి చెక్ డాంలో ఎప్పటినుండో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కంప చెట్లను తొలగించి నీటి నిల్వ ఉండేందుకు సౌకర్యాన్ని కల్పించారు. ఈ విధంగా నోరులేని జీవాలకు నీటి సౌకర్యం కల్పించడం పుణ్యకార్యంగా భావించి ఈ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి వెంకట్ నారాయణ మక్కెన తిరుపతయ్య మన్నెం సుబ్బయ్య పసుపులేటి రమణయ్య తదితరులు ఉన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రెండు మోటార్బైక్లు ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన పట్టణ శివారు ప్రాంతమైన విద్యుత్ సబ్ స్టేషన్ సమీపాన గల 167-బీజీ జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకొంది. వివరాల మేరకు.. మండలంలోని వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు స్కూటీపై దుత్తలూరు వైపు వెళుతున్నాడు. అలాగే దుత్తలూరు నుంచి విజయ్ అనే వ్యక్తి తన మోటార్ బైక్ పై ఉదయగిరికి వస్తున్నాడు. ఈ తరుణంలో సబ్‌స్టేషన్ వద్దకు రాగానే రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో వారికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించడంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం వారిని ఇతర ప్రాంతాలకు తరలించారు. పోలీసులు వైద్యశాలకు చేరుకుని వివరాలు సేకరించారు.

# కార్మికుల కనీస వేతనం 26వేలు ఇవ్వాలి

● నియోజకవర్గ సీపీఐ మహాసభలో తీర్మానం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ప్రాజెక్టుల్లో పని చేస్తున్న కార్మికులకు కేంద్ర ప్రభుత్వం చట్టం ప్రకారం నెలకు 26వేల రూపాయలు వేతనం చెల్లించా లని సిపిఐ పార్టీ జిల్లా నాయకత్వం డిమాండ్ చేసింది. సోమవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పతాకావిష్కరణ జిల్లా నాయకులు చేశారు. అనంతరం కొన్ని తీర్మానాలు చేయడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పక్కా గృహాలు నిర్మాణం చేయాలని నిర్మాణ ఖర్చులకు 5లక్షల రూపాయలు ఇవ్వాలనికోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదం భాదితులకి మేకపాటి పరామర్శ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గం మండల కేంద్రమైన జలదంకి లో ఇటీవల ప్రమాదవశాత్తు పొట్లూరి శివ ఇళ్లు కాలిపోయింది. విషయం తెలుసుకున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి శివ ఇంటికి వెళ్లి ప్రమాదానికి గల కారనాలను అడిగి తెలుసుకుని 10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఇసుక మదన్మోహన్‌రెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ,వాకా మాధవరెడ్డి, సూరే వెంకటశేషారెడ్డి, రామిరెడ్డి, దేవరపల్లి మధురెడ్డి, అనిల్‌రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందుబాటులో ఉంది



**కలువాయి, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం పండి స్తున్న పంటలకు రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది. కలువాయి సొసైటీలో 400 బస్తాల యూరియా డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. అదేవిధంగా మాదన్నగారిపల్లి 400, కుల్లూరు 500, బద్దేవోలు 500, వేరుబోట్లపల్లి 500 బస్తాలు యూరియా రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం జరిగింది. కలువాయి మండలంలో మొత్తం 2300 బస్తాల యూరియా పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా ఇంకా అవసరమైన యూరి యాను రైతులకు రైతు సేవ కేంద్రాల ద్వారా, సొసైటీ ద్వారా పంపిణీ చేస్తామని మండల వ్యవసాయ అధికారి చల్లా కళారాణి తెలియజేశారు.

# 43 డివిజన్‌కు ఉపఎన్నికలు నిర్వహించాలని వినతి



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 43 డివిజన్‌కు ఉప ఎన్నికలు నిర్వహించాలని ఆ ప్రాంతవాసి ఆర్టిఐ సభ్యులు మొగల్ రబ్బానీ బేగ్ నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్‌కు వినతిపత్రం సమర్పించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ.. ఈ డివిజన్లో ఎన్నిక కాబడిన డిప్యూటీ మేయర్ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నికలకు ముందు రాజీనామా చేయడం జరిగిందని అన్నారు. అయితే అప్పటినుండి ఇప్పటివరకు 43వ డివిజన్‌లో ఉప ఎన్నికలు జరపకపోవడం విశేషం అన్నారు. 16 నెలలైనా ఉప ఎన్నికలు జరగకపోవడంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు 43 డివిజన్‌కు కార్పొరేటర్ ఉప ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు.

# ఎస్పీ పీజీఆర్ఎస్‌కు 82 ఫిర్యాదులు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా వ్యాప్తంగా 82 ఫిర్యాదులు అందాయి. టౌన్ డిఎస్పి సింధు ప్రియా ఫిర్యాదు దారుల నుంచి వినతులు స్వీకరించి, ఫిర్యాదు దారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి సిహెచ్. రామారావు, ఎస్బి-2 సిఐ శ్రీనివాసరెడ్డి, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

వచ్చిన ఫిర్యాదులో కొన్ని..

▸▸బాలాజీ నగర్ స్టేషన్ పరిధికి చెందినటువంటి వ్యక్తి ఓ నగల షాప్‌లో డ్రైవర్ గా పనిచేస్తున్నట్లు, పోస్ట్ ఆఫీస్‌లో పని చేస్తున్న అంకమ్మరాజు అనే వ్యక్తి, ఆ శాఖలో డ్రైవర్ జాబ్ ఇప్పిస్తానని నాలుగు లక్షల ముప్పై వేల రూపాయలు నగదు తీసుకొని, జాబు ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులు గురి చేస్తున్నాడని అదేవిధంగా చిన్న బజారు పరిధికి చెందిన వ్యక్తిని, తిరుపతికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి తిరుపతిలో లాజిస్టిక్ కంపెనీలో మేనేజర్ గా పని చేస్తున్నట్లు, తనకి నెల్లూరు బ్రాంచ్‌లో సీనియర్ సేల్స్ మేనేజర్ గా జాబ్ ఇప్పిస్తానని నమ్మించి ఐదు లక్షల రూపాయలు తీసుకున్నట్లు, 70వేలు రూపాయలు జీతం, 30వేలు రూపాయలు ఇన్సెంటివ్ వస్తాయని నమ్మించి, జాబు ఇప్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా బెదిరిస్తున్నారని, ఇబ్బందులకు గురి చేస్తున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు.

▸▸నెల్లూరు రూరల్ పరిధికి చెందినటువంటి వ్యక్తి యొక్క అమ్మగారిని ఉపాధి నిమిత్తం కాకినాడ ఏజెంట్ స్వామినాథన్ ద్వారా మస్కట్ అనే దేశానికి పంపించినట్లు, అక్కడ తన తల్లి అనారోగ్యంతో బాధపడుతున్నట్లు, మస్కట్లో తన తల్లికి ఉద్యోగం ఇప్పించకుండా, తనని తిరిగి మన దేశానికి తీసుకురాకుండా ఏజెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అసలు ఏజెంట్ స్పందించడం లేదని, మా అమ్మని తిరిగి రప్పించాలని, ఏజెంట్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

▸▸ముత్తుకూరు పరిధికి చెందిన మహిళను తన భర్త తరచూ కొట్టి వేధిస్తున్నాడని, ఇంటి నుండి గెంటివేశారని అదేవిధంగా వేదాయపాలెం పరిధికి చెందిన మహిళను తన భర్త అత్తమామలు అధిక కట్నం కోసం వేధిస్తూ, ఇంటి నుండి గెంటివేశారని, కౌన్సిలింగ్ నిర్వహించి కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు.

▸▸కావలి పరిధికి చెందిన మహిళను తన భర్త చనిపోయిన తర్వాత కూరగాయలు మార్కెట్లో కూరగాయలు అమ్ముకుంటున్నట్లు, అదే ప్రాంతానికి చెందిన గొల్లపల్లి హరిబాబు, వెంకట్రామయ్య అనే వ్యక్తులు వారితో సంబంధం పెట్టుకోవాలని వేధిస్తున్నారని, తన మీద దాడి చేశారని, వారు చెప్పినట్టు వినాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, విచారించి న్యాయం చేయాలని కోరారు. కావలి రూరల్ పరిధికి చెందిన వృద్ధురాలిని తన కొడుకు కోడలు తన బాగోగులు పట్టించుకోవడంలేదని, ఇంటి కాగితాలు అడ్డుపెట్టుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నారని విచారించి న్యాయం చేయాలని కోరారు.

# పారిశుధ్య కార్మికుల ఆందోళన ఉద్రిక్తత

▸ జిల్లా కలెక్టరేట్లోకి చొచ్చుకుని వెళ్లేందుకు ప్రయత్నం ▸ అడ్డుకున్న పోలీసులు.. గందరగోళం





**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు సోమవారం నిర్వహించిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మె పోరాటంలో భాగంగా నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నుండి విఆర్సి మీదుగా కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీని మున్సిపల్ కార్మికుల నిర్వహించారు. మా కడుపులు కొట్టొద్దు. కాంట్రాక్టర్లకు పనులు అప్పగించొద్దని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కలెక్టరేట్ కు చేరుకున్న మున్సిపల్ కార్మికులు బైటాయించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ వచ్చి తమ సమస్యల పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ధర్నా శిబిరం వద్దకు వచ్చి మా గోడు వినాలని కార్మికులు డిమాండ్ చేశారు. అధికారుల నుండి ఏ సమాధానం రాకపోవడంతో మేమే కలెక్టర్ వద్దకు వెళ్లి మా గోడు చేసుకుంటామని కలెక్టర్ ఆఫీసులోకి వెళ్లేందుకు మున్సిపల్ కార్మికులు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకొని గేట్లు వేశారు. కొంతసేపు తోపులాట ఉద్రిక్తత వాతావరణం నెలకొనడంతో అనేకమంది మహిళా కార్మికులకు గాయాలు అయ్యాయి. నలుగురు మహిళా కార్మికులకు రక్త గాయాలయ్యాయి ఇద్దరు తీవ్ర అస్వస్థతకు లోనయ్యారు. తోటి కార్మికులు వెంటనే వారిని ఆసుపత్రులకు తరలించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులతో,కార్మికులతో పోలీసులు చర్చ



జరిపి కలెక్టర్ వద్దకు తీసుకువెళ్లారు. అనంతరం యూనియన్ నాయకులు కలెక్టర్ ఆనంద్ కు సమస్యలతో కూడిన అర్జీని సమర్పించి పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కత్తి శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శి కే. పెంచల నరసయ్యలు మాట్లాడారు. గతంలో 279 జీవో పేరుతో కార్మికుల పనులను కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు ప్రయత్నించగా కార్మికులు సంఘటితంగా పెద్ద ఎత్తున పోరాడి వాటిని వెనక్కి తిప్పి కొట్టారని అన్నారు. ఆ పోరాటం ఫలితంగానే నారాయణ గతంలో ఓటమి పాలయ్యారని గుర్తు చేశారు. మరలా కాంట్రాక్టర్ల జేబులు నింపడం కోసం బలహీనవర్గాలు పేద కార్మికులైన పారిశుద్ధ్య కార్మికుల పనులను కాంట్రాక్టర్లకు అప్పగించే చర్యలకు పాల్పడడం విచారకరమని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనిది మొట్టమొదటిగా నెల్లూరు నుండే టెండర్లు పిలిచి కాంట్రా క్టర్లకు పనులు అప్పగించే చర్యలకు మంత్రి పూనుకున్నారని అన్నారు. తక్షణ మే పిలిచిన టెండర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నెల్లూరు నగర నాయకుల పి.సూర్యనారాయణ, రూరల్ నాయకులు సుధాకర్, నాగేశ్వరరావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

## కోర్టు ఆంక్షలున్నా స్థల ఆక్రమణ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం బోయలచిరువెళ్ళ మజరా నబ్బీనగరంలో ఒక స్థలం విషయమై కోర్టు ఆంక్షలున్నా కొందరు ఆస్థలాన్ని ఆక్రమించుకునేందుకు యత్నిస్తున్నారని ఆ గ్రామానికి చెందిన షేక్ ఫరూక్ ఆవేదనతో తెలిపారు. ఈస్థలం వివాదంలో ఉందని, హైకోర్టులో డబ్ల్యుపి 18297/2025ద్వారా స్టేటస్‌కో ఉందన్నారు. నిబంధనలను ఉల్లంఘించి కొందరు వ్యక్తులు ఈ స్థలంలో జెసిబితో చెట్టు తొలగిస్తూ కబ్జాకు యత్నిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సంబంధిత అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఫరూక్ విన్నవించారు.

## రానున్నది జగనన్న రాజ్యమే.. మేకపాటి



**జలదంకి, మేజర్‌న్యూస్ :** కలసికట్టుగా పనిచేసి చంద్రబాబు మోసాలను గ్రామస్థాయి వరకు ప్రతీ ఒక్కరికి తెలియజేసి జగనన్నని ముఖ్యమంత్రి చేసేవరకు విశ్రమించక పనిచేద్దాం మేక పాటి రాజా గోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం జలదంకి లోని పద్మావతి కళ్యాణ మండపంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగావైసీపీ ఉదయగిరి ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న జగనన్న ప్రభుత్వంలో కార్యకర్తలకి పెద్దపీట.. త్వరలో నాయకులతో కలసి గ్రామాలలో పర్యటిస్తా.. చంద్రబాబు మోసాలను ప్రజలకి వివరిద్దాము.. జగనన్న ఉండి ఉంటే బాగుండు అని ఇప్పటికే ప్రజలు భాధ పడుతున్నారు. మండల కేంద్రమైన జలదంకిలో జరిగిన బాబూ షూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమంలో ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలియజేశారు. అనంతరం బాబు షూరిటీ. భవిష్యత్తు గ్యారెంటీ పోస్టర్లును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఇస్కా మదనమోహన్ రెడ్డి, తిప్పారెడ్డి ఇందిరమ్మ, సూరే వెంకట శేషారెడ్డి, వాక మాధవ్ రెడ్డి, శివ లీలమ్మ, పాలవల్లి మాలకొండ రెడ్డి, రావి ప్రసాద్ నాయుడు, గుర్రం జగ్గయ్య నాయుడు, రామిరెడ్డి, దేవరపల్లి మధు రెడ్డి, వట్టికాల్ల బాలయ్య, గుమ్మలంపాటి సుబ్బారావు, బోడిమల్ల కృష్ణారెడ్డి, మండలంలోని వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపరిష్కారానికి ప్రత్యేక చర్యలు : తహసిల్దార్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో ప్రజల, ప్రధానంగా రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామని తహశిల్దారు పి.పద్మజాకుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె తమ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించి విచ్చేసిన ప్రజలనుండి అర్జీలు స్వీకరించడంతోపాటు వారినుండి వివరాలను సమగ్రంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సోమవారం ఇచ్చే అర్జీలకు చట్టబద్ధత ఉంటుందని, నమోదు చేసుకుంటామని, మిగతా రోజుల్లో ఇచ్చే అర్జీలకు కూడా ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రజలిచ్చే అర్జీల్లోని సమస్యలను రికార్డుల ఆధారంగా, అనుభవాల ఆధారంగా, వివిద విచారణల ద్వారా తెలుసుకుంటామని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పద్మజాకుమారి పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ప్రలనుండి వచ్చే అర్జీలను విఆర్వోలు, రెవిన్యూ ఇన్స్‌పెక్టర్, మండల సర్వేయర్, సచివాలయాల సర్వేయర్లుకు పంపి సమగ్ర విచారణ చేయిస్తుంటామని, నివేదికలు రాగానే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహశిల్దారు వెల్లడించారు. కార్యక్రమంలో వివిద శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఆర్ఐ, సర్వేయర్, విఆర్వోలు పాల్గొన్నారు.

# నిర్దేశించిన సమయంలోపు సమస్యలు పరిష్కరించాలి

## కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని టిడ్కో గృహాల నిర్మాణాలను వేగవంతంగా పూర్తిచేసి, విజయ దశమి నాటికి బి, సి కేటగిరీల డబల్ బెడ్ రూమ్ గృహాలను లబ్ధిదారులకు అందించనున్నామని కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికను కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి లబ్ధిదారులకు అందజేయనున్నామని తెలిపారు. వివిధ కారణాలవల్ల లబ్ధిదారులకు కొన్ని గృహాలు మంజూరు కాలేదని, వాటికోసం గతంలో చెల్లించిన మొత్తాలను తిరిగి లబ్ధిదారులకు అందిస్తామని కమిషనర్ వెల్లడించారు. అనుమతులు లేని భవన నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. నేషనల్ లోక్ అదాలత్ ద్వారా నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో ఇప్పటివరకు 13 భవనాల నుంచి అపరాధ రుసుమును వసూలు చేశామని కమిషనర్ వెల్లడించారు. అక్రమ కట్టడాలు ఉంటే వాటిపై చర్యలు తప్పని కమిషనర్ హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాలపై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విభాగాల వారీగా అకౌంట్ సెక్షన్ 3, ఆప్కాస్ 3, ఇంజనీరింగ్ 11, టిడ్కో హౌసింగ్ 20, రెవెన్యూ 7, టౌన్ ప్లానింగ్ 7, పబ్లిక్ హెల్త్ 4, మొత్తం 55 అర్జీలను కమిషనర్ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్నారు. నిర్దేశించిన సమయంలోపు సమస్యలన్నిటిని పరిష్కరించాలని విభాగాల ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సెక్రటరీ శ్రీలక్ష్మి, మేనేజర్ రాజేశ్వరి, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

# మున్సిపల్ ఉద్యోగులను అభినందించిన సీఎం చంద్రబాబు



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ఉన్న పురపాలక సంఘాలు అన్నీ కూడా స్వచ్ఛంద స్వర్ణాంధ్రలో భాగమై ప్రతి మూడవ శనివారం రోజున ఆఫీసు సిబ్బందితో తన కార్యాలయం చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, అలాగే ప్లాస్టిక్ రహిత సమాజంగా నిర్మించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఆ విధంగానే కావలి పట్టణ మున్సి పల్ పరిధిలో ఎక్కడ కూడా అపరిశుభ్రంగా లేకుండా స్వచ్ఛంద స్వర్ణాంధ్రలో భాగంగా క్లీనర్ గ్రీన్‌గా ఉంచేందుకు రాబోవు తరానికి మాదిరిగా ఉండాలని ఉద్దేశంతో కావలి పట్టణాలు ర్యాలీలు నిర్వహించి అవేర్నెస్ కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అలాగే ప్లాస్టిక్ రహిత అవగాహన కార్యక్రమాలను ర్యాలీలను నిర్వహించడం జరిగింది. దీనిపై కావలి పట్టణ మున్సిపాలిటీకి నారా చంద్రబాబు నాయుడు శానిటి ఇన్స్పెక్టర్‌ని తిరుపతిలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ప్లాస్టిక్ కాలుష్య రహిత అంతం చేసే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఎండి బషీర్ ఇన్స్పెక్టర్ కి అవార్డు ప్రధానం చేశారు. కావలి మున్సిపల్ కమిషన్ జి.శ్రావణ్ కుమార్‌ని ప్రత్యేకంగా అభినందించారు.

## కలువాయి నుండి శ్రీశైలంకు బస్సు ఏర్పాటు

**కలువాయి, మేజర్‌న్యూస్ :** నుండి శ్రీశైలంకు బస్సు సౌకర్యాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, డీఎం మురళీకృష్ణలు తెలిపారు. ఏర్పాటు కొరకు చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, డీఎం మురళీకృష్ణలను విశ్రాంత ఆర్టీసీ కండక్టర్ మోడిపోయిన కృష్ణయ్య, కలువాయి మండల బీసీ నాయకులు అరిబోయిన సుందర యాదవ్, తురక రమణయ్య, పునగాని కళ్యాణ్‌బాబులు కలసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నెల్లూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, జనసేన సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున్ యాదవ్ చొరవతో భక్తులకు శ్రీశైలం వెళ్లేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందని వారు తెలిపారు. నెల్లూరు నుండి పొదలకూరు ఆదురుపల్లి, కలువాయి, సోమశిల, అనంతసాగరం, మర్రిపాడు, మీదుగా మార్కాపురం శ్రీశైలంనకు బస్సు మార్గం ఏర్పాటు కానుంది.

# ఆలయాల అధ్యాత్మికతకు అండగా మంత్రి ఆనం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆలయాల ఆధ్యాత్మికతకు రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నిలిచారని, ఆయన సారధ్యంలో దేవాదాయశాఖ దూసుకెళుతుందని, ఆయన తన శాఖలో నూరుశాతం విధులను విజయవంతంగా నిర్వహిస్తున్నారని సర్వత్రా కొనియాడుతున్నారు. కూటమి ప్రభుత్వంలో ఆనం మంత్రిత్వంతో ఆ శాఖ నిర్వహణలో అనేక మార్పులు, సంస్కరణలు, నూతన నిర్ణయాలతో పరిస్థితి పూర్తిగా మారింది. ప్రభుత్వమే దేవాలయాల పరిరక్షణను బాధ్యతగా తీసుకొంది. వైసిపి హయాంలో భ్రష్టుపట్టిన ఆలయాలను కూటమి సర్కార్ ప్రక్షాళనకు చర్యలు చేపట్టింది. భక్తుల మనోభావాలకు తోడుగా ధూపధీప నైవేద్యపథకం (డిడిఎన్ఎస్) తెచ్చారు. ఈపథకం పటిష్టంగా ఆలయాల నిర్వహణకు తోడైంది. ఈపథకం ద్వారా ఇప్పటివరకు 321ఆలయాలకు డిడిఎన్ఎస్ మంజూరు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 70నియోజక వర్గాల్లో ఈపథకం విస్తరించారు. గత పాలకులు హయాంలో నిర్లక్ష్యానికిగురైన నైవేద్యాలకు నోచుకోని ఎన్నో ఆలయాలకు ఆనం రామనారాయణరెడ్డి చొరవతో పురుజ్జీవనం పొందుతున్నాయి. సమాజహితానికి సంకేతంగా కామన్‌గుడ్‌ఫండ్ అమలులోకి తెచ్చారు. కేవలం భక్తుల అవపరాలకు మాత్రమే కాకుండా ఆలయాల అభివృద్ధి, మౌళికవసతులు అభివృద్ధికి కేంద్రబింధువుగా కామన్‌గుడ్‌ఫండ్ ఉపయోగపడుతుంది. 133సిజిఎఫ్ పనులకు 106.62కోట్ల రూపాయలు మంజూరు చేశారు. 76నియోజకవర్గాలకు వర్తిస్తుంది. 21జిల్లాల్లో డిడిఎన్ఎస్ పథకం 25జిల్లాల్లో సిజిఎఫ్ పథకం ప్రయోజనకరంగా ఉంది. ఆనం రామనారాయణరెడ్డి దేవాదాయశాఖామంత్రి పదవిచేపట్టినప్పటినుండి ఎన్నెన్నో మార్పులు తెచ్చారు. ఆలయాల అర్చకుల వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు జారీచేయగా 2260 కుటుంబాలకు వేతనపెంపుతో లాభం చేకూరింది. డిడిఎన్ఎస్ పథకంద్వారా 50వేలలోపు ఆదాయం ఉన్న ఆలయాల్లో పనిచేసే అర్చకులకు ఇచ్చే 5వేల రూపాయలను 10వేలకు పెంచారు. దాంతో 5202కుటుంబాలు లబ్ధిపొందుతున్నారు. ఆలయాల ఆగమ, మతపరమైన వ్యవహారాల్లో పూర్తిస్వతంత్రత కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఆలయవారసత్వాన్ని కాపాడడం, పునరుద్ధరణకోపం ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేశారు. ప్రతి ఆలయ ట్రస్ట్‌బోర్డులో ఒక బ్రాహ్మణుడు, ఒక నాయీబ్రాహ్మణుడు తప్పనిసరిగా చేర్చేలా ఇద్దరి సభ్యుల పెంపు నిబంధనలు రూపొందించారు. ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణుల కనీసవేతనాన్ని 25వేల రూపాయలకు పెంచారు. వేదవిద్య అభ్యశించిన నిరుద్యోగులకు సంభావనానిధిగా నెలకు 3వేలరూపాయలు ఆర్థికపసాయమందిస్తున్నారు.

### ఆనం సారధ్యంలో దూసుకెళుతున్న దేవాదాయశాఖ

ఈకార్యక్రమం ద్వారా 600మంది లబ్ధిపొందుతున్నారు. ఉత్సవాలు, పండుగల సందర్భంగా భక్తులకు మరింతగా మెరుగైన సైకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. శాఖలోని అధికారులు, కార్యనిర్వహణాధికారులు పనితీరుమీద భక్తులనుండి ఫీడ్‌బ్యాక్ తీసుకునే విధంగా ఏవిఆర్ఎస్ వ్యవస్థను ప్రారంభించారు. ఇలా ఎన్నెన్నో నిర్ణయాలు, మార్పులు, సంస్కరణలు ఈ కూటమిప్రభుత్వ సమర్ధపాలనకు ,బాధ్యతాయుతమైన సేవలకు బలమైన అడుగుగా ఆశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెబుతున్నారు. ఈనిర్ణయాలు ఆనం రామనారాయణరెడ్డి నిబద్ధతకు, సమర్ధతకు నిదర్శనంగా జనాలు అభిప్రాయపడుతున్నారు. వైసిపి విధ్వంసం నుండి అభివృద్ధి వికాసం వైపు కూటమి ప్రభుత్వం కొనసాగుతోంది. గత పాలనలో ఆలయాలపైదాడులు, పూజారులపై పలుచోట్ల దాడులు, హిందువుల మనోభావాలను తుంగలో త్రొక్కడం, హుండీలదోపిడీ జరగ్గా ప్రసాదాల్లో బొద్దింకలు, చిడతలు, అంటూ పుకార్లు పుట్టిస్తున్నారని, నాడు దేవాలయాలకు వైసిపి రంగులు వేశారని, రధాలు తగులబెట్టడం, పవిత్రమైన తిరుమలలో అన్యమతస్థులకు పెద్దపీటవేయడం,



గ్రామగ్రామాన మతమార్పిడీలు తదితర అంశాలు ఆలయసంస్కృతిని పూర్తిగా కలుషితం చేశాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. కూటమి ప్రభుత్వం దేవాలయాలను కేవలం మతపరంగానేకాకుండా మన సంస్కృతీ సాంప్రదాయాలకు అనుగుణంగా నిలిపేందుకు కృషి జరుగుతుంది. భవిష్యత్తు మరింత ఆశాజనకంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రంలో దేవాదాయశాఖలో మార్పులు ఆనం రామనారాయణరెడ్డి కృషికి, చిత్తశుద్ధికి, ఆయన సమర్ధతకు నిదర్శనాలని కూడా సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు.

- నిత్యం ప్రజల సంక్షేమం కోసం పనిచేసే వ్యక్తి చంద్రబాబు
- ఏడాది కాలంలో చేపట్టిన సంక్షేమాన్ని వివరించేందుకే సుపరిపాలనలో తొలి అడుగు
- కావలి రూరల్ మండలం చలంచర్లలో ఇంటింటి ప్రచారం
- హాజరైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి
- రూ.6 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించిన నేతలు

# సీఎం పాలనానుభవంతో రాష్ట్రాభివృద్ధి





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనానుభవంతోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారని వివరించారు. సోమవారం కావలి నియోజకవర్గంలోని కావలి మండలం, చలంచర్ల పంచాయతీలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా చలంచర్ల పంచాయతీలో రూ.6 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ.. కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ తల్లికి వందనం, పింఛన్లు వంటి పథకాల అమలుపై ప్రజలను అడిగి వారి అభిప్రాయాలు సేకరించారు. సీఎం చంద్రబాబు పాలన బాగుందా అని తెలుసుకున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డి.. వారి సమాధానాలపై హర్షం వ్యక్తం చేశారు. ఇంకా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయని ఆరా తీశారు. ఇంటింటికి తెలుగుదేశం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు గారికే దక్కుతుందన్నారు. ఈ ఏడాది కాలంలో 20 సార్లు ఢిల్లీ వచ్చిన సీఎం.. ఒక్క క్షణం కూడా తీరిక లేకుండా పనిచేస్తున్నారని వివరించారు. నిత్యం కేంద్ర మంత్రులను కలుస్తూ.. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను సాధిస్తుంటారని పేర్కొన్నారు. ఇంతలా కష్టపడి పనిచేసే సీఎం పాలనలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు.

కావలి అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎంతో కష్టపడుతున్నారని, ఈ రోజు దాదాపు 6 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కావలి నియోజకవర్గం తన సొంత ప్రాంతమని, ఈ ప్రాంత అభివృద్ధికి తప్పకుండా కట్టుబడి ఉన్నామన్నారు. బిపిసిఎల్, దగదర్తి ఎయిర్‌పోర్ట్ వంటి ప్రాజెక్టులతో కావలిలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి.. ప్రజలకు పేరు పెట్టి పిలవడం అమితానందాన్ని ఇస్తోందన్నారు. 2018లో చలంచర్ల గ్రామంలో విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ పెట్టామని, నాటి నుంచి నేటి వరకు నిరంతరాయంగా పనిచేస్తోందన్నారు. గ్రామంలో ప్రజల ఆప్యాయతానురాగాలు మర్చిపోలేమన్నారు. జిల్లావ్యాప్తంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 200 వాటర్ ప్లాంట్లను స్థాపించామని పేర్కొన్నారు. కావలి అభివృద్ధి గురించి ఎమ్మెల్యే కృష్ణారెడ్డితో చర్చించానని, కచ్చితంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతామన్నారు.

ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గంలో చలంచర్ల గ్రామం తనను అక్కున చేర్చుకుందని, అందుకే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టామన్నారు. ఇంకా అనేక పనులు పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. చలంచర్ల రోడ్డు నిర్మాణం పూర్తయిందని, జల జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచి నీరు ఇస్తున్నామన్నారు. సిరిపురంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారితో కలిసి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డికి పబ్లిసిటీ అంటే నచ్చదని, విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తూ అందరిని ఆదుకుంటారన్నారు. 2018లో ఈ గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీరు అందించారని గుర్తు చేశారు. కావలి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల వెంకటరావు, రాంప్రసాద్, ఛాగంటి వెంకటేశ్వర్లు, గుర్రం సునీల్, బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో అశ్రద్ధ కనబరిస్తే చర్యలు తప్పవు

### అధికారులను హెచ్చరించిన కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అశ్రద్ధ కనబరిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను హెచ్చరించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో పిజిఆర్ఎస్ అర్జీలు, ఇళ్ల నిర్మాణాల పురోగతి, ఉపాధిహామీ పనులు, పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు మొదలైన అంశాలపై సబ్ కలెక్టరు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు, తహశీల్దార్లు, ఆయాశాఖల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను చేరుకోవడంలో అశ్రద్ధగా వుంటే కఠిన చర్యలకు వెనకాడే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పిజిఆర్ఎస్ అర్జీలను నిర్దిష్ట గడువులోగా క్వాలిటీగా పరిష్కరించాలని సూచించారు. సిటిజన్ ఫీడ్‌బాక్‌ను తీసుకోవాలన్నారు. జిల్లాలో గృహ నిర్మాణాలు, ఉపాధి హామీ పనుల పురోగతి మెరుగుపడాల్సి వుందన్నారు. అధికారులందరూ తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. గృహనిర్మాణాల్లో వివిధ దశలను పూర్తి చేసి ఇళ్లు పూర్తయ్యేలా ఎంపిడివోలు, హౌసింగ్, ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు. ఎపివోలు ఉపాధిహామీ పనిదినాలను పెంచి కూలీలకు పనులు కల్పించాలన్నారు. హౌసింగ్‌లో ఉపాధిహామీని అనుసంధానిస్తూ 90రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. జిల్లాలోని, విద్యాశాఖాధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి బడిఈడు పిల్లలందరూ బడిలో చేరేలా, ఒకటో తరగతిలో రిజిస్ట్రేషన్లు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని సక్రమంగా అందించాలని, మంచినీటి వసతి సౌకర్యాలను మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడమే ప్రధాన లక్ష్యంగా యంత్రాంగం పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో డిఆర్ఓ హుస్సేన్ సాహెబ్, హౌసింగ్, డ్వామా పీడీలు వేణుగోపాల్, గంగాభవాని, విద్యుత్ ఎస్ఈ విజయన్, డిఈఓ బాలాజీరావు, డిపిఓ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి ప్రజల రుణం తీర్చుకోలేనిది






**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండల కేంద్రంలోని కాకుమాను కళ్యాణ మండపంలో "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో" కార్యక్రమాన్ని మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి కుమార్తె శ్రీమతి కాకాణి పూజితమ్మ నిర్వహించారు. కార్యక్రమానికి అధిక సంఖ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజితమ్మ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతున్నా, బెదరకుండా మాకు అండగా నిలుస్తున్న సర్వేపల్లి కుటుంబ సభ్యుల రుణం తీర్చుకోలేనిదన్నారు. నాన్నను అక్రమ కేసులతో జైలులో పెట్టినా, నాన్న న్యాయాన్ని, నిజాయితీని నమ్ముకొని ధైర్యంగా ఉన్నారన్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో వాగ్దానం ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు మర్చిపోయిన హామీలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుర్తు చేయడం దురదృష్టకరం అన్నారు. జగన్మోహన్ రెడ్డి హామీచ్చిన దానికంటే మిన్నగా పథకాలు అందించి, ప్రజల మన్ననలు పొందారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్నా, అన్నదాత సుఖీభవ ఇస్తానని రైతులను చంద్రబాబు మోసం చేస్తే, చెప్పిన దానికన్న మిన్నగా రైతులకు రైతు భరోసా ద్వారా పెట్టుబడి సహాయం అందించి జగన్మో హన్ రెడ్డి రైతు పక్షపాతిగా నిలిచారన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తే గాని, కూటమి ప్రభుత్వం ఏ పథకం అమలు చేయడం లేదన్నారు. ఏడాది కాలం ఎటువంటి పథకం అమలు చేయకుండా, నేడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటాలు చేయడంతో, ప్రజల నుండి వస్తున్న వ్యతిరేకతను డైవర్ట్ చేసేందుకు ప్రశ్నించేవారిపై కేసులు పెట్టి, జైళ్లకు పంపుతున్నార న్నారు. నాన్నను జైల్లో పెట్టినా, కేసులు పెడుతామని భయపెడుతున్నా, మా వెంట నిలబడుతున్న కార్యకర్తల కోసం ప్రాణాలు అడ్డు పెట్టయినా కాపాడుకుంటామన్నారు. చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలలో తీసుకొని వెళ్లి, ప్రజలకు ప్రతి పథకం అమలయ్యేంత వరకు పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# యాప్‌లబెడదతో అంగన్‌వాడీలకు అసౌకర్యం





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం అమలుచేస్తున్న యాప్‌లతో అంగన్ వాడీ కార్యకర్తలు నానా అవస్థలు పడుతుండగా లబ్దిదారులు తమకు సకాలంలో సరుకులు అందక ఇబ్బందిపడుతున్నామని వాపోతున్నారు. ఈ సమస్య పరిష్కారం కోరుతూ సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలు, లబ్దిదారులు భోజనవిరామసమయంలో సంయుక్తంగా ధర్నా నిర్వహించిన అనంతరం సిడిపివో పి.సునీలతకు ఒక వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినివర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, పిల్లకు ఫేస్‌యాప్‌ను రద్దుచేయాలని వారు ముక్తకంఠంతో కోరారు. ఐసిడిఎస్ లక్ష్యం పేదగర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికఆహారం,ఆరోగ్యం, పూర్వప్రాధమిక విద్య అందిండమేనన్నారు. పోషణ్‌ట్రాకర్‌యాప్, బాలసంజీవని యాప్ తీసుకొచ్చి లమ్దిదారులకు ఆహారాన్ని ఓటిపి ద్వారా ఇకెవైసి చేసి ఫోటోక్యాప్చర్ చేస్తేనే సరుకులు ఇచ్చేలా నిబంధనలు విధించారన్నారు. దాంతో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. గతంలోలాగా సంతకాలు చేయించుకొని సరుకులు ఇచ్చే విధానాన్ని అమలుచేయాలని వారు కోరారు. సరుకులు, కోడిగ్రుడ్లు ఒక్కదపాగా సరఫరా కావడం లేదని, సరుకులు ఇచ్చే సమయంలో అంగన్‌వాడీ కార్యకర్త ఫోటోతోపాటు లబ్దిదారుల ఫోటోలు కూడా తీసి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఈ విధానం అంగన్‌వాడీ కార్యకర్తలకు పనిభారంకాగా లబ్దిదారులు వచ్చిన సమయంలో సర్వర్ పనిచేయకపోవడం, నెట్ సిగ్నల్స్ అందుబాటులో ఉండకపోవడంతో లబ్దిదారులు వెనుదిరిగి మళ్ళీమళ్ళీ రావాల్సి వస్తోంది. ఈ అసౌకర్యాలయవలన అంగన్‌వాడీ కార్యకర్తలు విసిగివేసారిపోతున్నారు. మానసికవేదనకు గురవుతున్నామంటున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు 2020లో సెల్‌ఫోన్లు ఇచ్చారని, దాదాపు90శాతం అవి చెడిపోయాయన్నారు. యాప్‌లకు కావాల్సిన నెట్‌స్పీడ్ ఇవ్వలేదని, ఈ విషయమై ఎలాంటి శిక్షణలు ఇవ్వలేదని, గ్రామాల్లో, మారుమూలప్రాంతాల్లో ఫోన్‌లకు సిగ్నల్స్ సక్రమంగా ఉండడం లేదని, కానీ ఆన్‌లైన్‌లో నమోదైతేనే సరుకులు ఇవ్వాలంటే ఇబ్బందికరంగా ఉందని వారంతా వాపోతున్నారు. తాము సరుకులకు వెళ్ళిన సమయంలో తమ ఫోటోలు తీసినా ఆన్‌లైన్‌లో నమోదుకానందున తాము మళ్ళీమళ్ళీ తిరగాల్సి వస్తైఉందని, పాతవిధానమే తమకు అనుకూలంగా ఉంటుందని లబ్దిదారులు పేర్కొన్నారు. ఈవిధానం వలన ప్రీస్కూల్స్ దెబ్బతింటున్నాయని, పిల్లల సంఖ్య తగ్గేపరిస్థితి ఏర్పడిందని అంగన్‌వాడీ కార్యకర్తలు పేర్కొన్నారు. లబ్దిదారులు గతంలోలాగా సంతకాలు చేయించుకొని సరుకులు ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయించాలని కోరుతున్నారు. ఈసమస్యలను ప్రభుత్వం పరిశీలించి ఈ విధానం రద్దు చేయాలని, లేదా ఆన్‌లైన్ సిగ్నల్స్‌సిస్టం బలోపేతం చేయాలని, కొత్త సెల్‌ఫోన్లు ఇవ్వాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీవర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, నాయకులు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ, హమీదా, సునీత, విజయమ్మ, మస్తానమ్మ, వాణి, వేణుకుమారి, లక్ష్మీనారాయణమ్మ, పద్మావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పలువురు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో.. వల్లూరు కాలువకు మోక్షం

- గుర్రపు డెక్క.. పాచి తీగ తొలగింపు
- కాలువ గట్టుపై సీసీ కెమెరాలు ఏర్పాటు
- హర్షం వ్యక్తం చేసిన రైతన్నలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పంటపాలెం సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు మునుకూరు మురళీధర్ రెడ్డి సొంత నిధులు ఖర్చుపెట్టి అన్నదాతలకు అండగా నిలిచారు. తన దాతృత్వంతో వల్లూరు కాలువను బాగు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ జల వనరులు శాఖ పరిధిలో పంటపాలెం, వల్లూరు చెరువుల ప్రాంతంలో రెండో పంట కింద వరి సాగు చేస్తూ వేరుశనగ సాగు చేస్తున్నారు. ఈ పంటలకు సాగునీరు అవసరం. వల్లూరు కాలువకింద వచ్చేటువంటి కొత్త, పాతకాలవలు అధ్వానంగా తయారయ్యాయి. గుర్రపు డెక్క ఆకుతో పాటు పాచి తీగ ఎక్కువగా కావడంతో పంట పొలాలకు సాగునీటి ప్రవాహం తగ్గిపోయింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ దృష్టికి సాగునీటి సంఘం అధ్యక్షులు తీసుకువెళ్లగా రైతులకు అండగా ఉండాలని ఎమ్మెల్యే సూచించగా సొంత నిధులు ఖర్చు పెట్టివల్లూరు కాలువలో పనులు జరిగేలా సాగునీటి సంఘం అధ్యక్షులు మునుకూరు చేశారు. రైతులకు అండగా నిలిచారు. వేరుశనగ తో పాటు వరి పంట సుమారు 1400 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. కాలువ బాగు చేయడం వల్ల సాగునీరు ప్రవాహం తేలిక అయింది. నీరు వేగవంతంగా ప్రవహిస్తూ పొలాలకు చేరింది. సన్న చిన్న కారు రైతాంగానికి ప్రయోజనం చేకూరింది. ప్రస్తుతం పంట పొలాలు సాగునీరుకు అనుకూలంగా అయినాయి. అదే విధంగా ఈదుల వారి పాలెం సప్లై ఛానల్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. ఈ పరికరాలు ఏర్పాటుకు కూడా మునుకూరు సొంత డబ్బులు ఖర్చు పెట్టినారు. సీసీ కెమెరాల వల్ల నీటి వినియోగం, తూములు రక్షణ , రైతులు రాకపోకలు, అధికారుల పరిరక్షణ బాగుంటుందని ఆయన తెలియజేశారు. వల్లూరు కాలవను బాగు చేయడం వల్ల రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# సంస్కరణలు తెచ్చినా పథకాలు అమలు చేస్తున్నా మార్పురాని పాఠశాలలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ఎన్నిసంస్కరణలు తెచ్చినా ఎన్ని పథకాలు అమలుచేస్తున్నా విద్యాలయాల్లో మార్పులు రావడం లేదని వెల్లడవుతుంది. విద్యార్థుల సంఖ్య పెరగడం లేదు. వైసిపి ప్రభుత్వం గతంలో ఇచ్చిన జివో 117ను రద్దుచేయడంతో ఇకనైనా గ్రామీణ ప్రాంత పాఠశాలల మనుగడ సాగిస్తాయా అంటూ ప్రజలు చర్చించుకుంటుండగా కూటమి ప్రభుత్వం వచ్చాక పలు మార్పులు, సంస్కరణలు తెచ్చినా ఫలితాలు ఆశాజనకంగా కానరావడం లేదు. జాతీయవిద్యావిధానానికి అనుగుణంగా గత ప్రభుత్వం పలు పాఠశాలలను సమీప పాఠశాలల్లో విలీనంచేస్తూ 117 జివో విడుదల చేసి అమలుచేయడంతో అనేక పాఠశాలలు మూతపడడం, పలు పాఠశాలలు 10లోపు విద్యార్థులతో సాగుతుండడం జరుగుతోంది. కూటమి ప్రభుత్వం ఆ జివోను రద్దుచేసి కొత్తగా మాడల్‌స్కూళ్ళు ఏర్పాటు, క్లస్టర్ విధానం అమలు, ప్రాధమికోన్నత పాఠశాలలను సమీప ఉన్నత పాఠశాలల్లో విలీనంచేసేలా నిర్ణయించారు. గతంలో ఉన్నతపాఠశాలల్లో విలీనంచేసిన 3,4,5తరగతుల విద్యార్థులను మళ్ళీ ప్రాధమిక పాఠశాలలకే పంపేలా నిర్ణయించారు. దాంతో గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు మనుగడ సాగిస్తాయని అందరూ భావిస్తుండేవారు. ప్రాధమిక విద్యను బలోపేతం చేస్తాం, విద్యార్థుల ఉజ్వలభవిష్యత్తుకు ప్రాధమిక దశలోనే పునాదులు వేస్తాం, ఆంగ్లమాధ్యమం ప్రవేశపెడుతున్నాం, చిన్నారులందరినీ సర్కారుబడులకు రప్పిస్తాం, అమ్మఒడి, మధ్యాహ్నంభోజనం, విద్యాదీవెన, విద్యాకానుక, యూనిఫారం దుస్తులు, బూట్లు,టైలు, పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇస్తాం అంటూ ఎన్నెన్నో ప్రయోగాలను వైసిపి ప్రభుత్వం అమలుచేసినా తీరా చూస్తే ఏఏటికాఏడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది. తల్లిదండ్రులు కాన్వెంట్లపై మోజు పెంచుకుంటుండేవారు. ఆత్మకూరు మండలంలో గత 3విద్యాసంవత్సరాలు, ఈ విద్యాసంవతర్సరం పరిశీలిస్తే విద్యార్థుల సంఖ్య రెండేళ్ళు పెరగకపోగా తగ్గిపోయింది. ఈఏడాది మాత్రం స్వల్పంగా విద్యార్థుల సంఖ్య పెరిగినా కొన్నిపాఠశాలల్లో నమోదైన సంఖ్యలు సందేహంగా ఉన్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.గత ప్రభుత్వ హయాంలో తరగతుల విలీనం, కొత్తతరగతుల ఏర్పాటు తదితర కారణాలతో విద్యావ్యవస్థ అస్థవ్యస్థంగా మారింది. తాజా తెలుగుదేశం ప్రభుత్వం ప్లస్‌టు రద్దు, తరగతుల విలీనం రద్దు తదితర నిర్ణయాలను తీసుకుంటుండడంతో ఇకనైనా విద్యావ్యవస్థ గాడినపడుతుందా అని జనాలు కొండంత ఆశతో ఎదురుచూస్తుండగా వారు కూడా కొద్ది మార్పులతో అదేపంథా అనుసరిస్తున్నారు. ఆత్మకూరు మండలంలో ఈ విద్యాసంవత్సరం పరిశీలిస్తే ఉన్నతపాఠశాలలు,

### ఆత్మకూరులో 11పాఠశాలల్లో 10లోపు విద్యార్థులు

ప్రాధమిక,ప్రాధమికోన్నత పాఠశాలలు 71 ప్రభుత్వపరంగా ఉన్నాయి. ఈ విద్యాసంవత్సరం ఆరంభమై అడ్మిషన్లు పూర్తయ్యాక పరిశీలించగా ఈ71పాఠశాలల్లో 1నుండి10తరగతుల విద్యార్థుల సంఖ్య 4646గా ఉండగా 14 ఉన్నత పాఠశాలల్లో 2646మంది విద్యార్థులు కాగా మిగతా 57 ప్రాధమిక పాఠశాలల్లో కేవలం 2000మంది మండలంలో మాత్రమే ఉన్నారు. గత సంవత్సరం విద్యార్థులు లేక మండలంలోని రావులకొల్లు, ఆరవేడుజంగాలపల్లి, అల్లీపురం పాఠశాలల్లో విద్యార్థులు గతంలో ఉన్నవారు వెళ్ళిపోగా సున్న నమోదు కావడంతో ఆపాఠశాలలు మూతపడ్డాయి. మండలంలోని 10మందికన్నా విద్యార్థులు తక్కువగా 11పాఠశాలలు, 20మందికన్నా తక్కువగా 11పాఠశాలలున్నాయి. అప్పారావుపాళెం ఈస్ట్ పాఠశాలలో 7మంది, అశ్వనీపురం పాఠశాలలో 8మంది, గొల్లపల్లి పాఠశాలలో 7మంది, కరటంపాడు మెయిన్ పాఠశాలలో 10మంది, ఎల్‌ఆర్‌పల్లి ఉర్దు పాఠశాలలో 6మంది, నల్లపురెడ్డిపల్లి పాఠశాలలో 6మంది, నరసాపురం పాఠశాలలో 4మంది, పేరారెడ్డిపల్లి ఎస్టీ పాఠశాలలో 10మంది, సాతానుపల్లి పాఠశాలలో 3మంది, టి.ముస్తాపురం పాఠశాలలో 7మంది, వాసిలి ఎస్‌సి పాఠశాలలో 5మంది మాత్రమే విద్యార్థులుండడంతో ఈ పాఠశాలల మనుగడ ప్రశ్నార్ధకంగా మారింది. బంట్లపల్లి పాఠశాలలో 21మంది, బి.చిరువెళ్ళ పాఠశాలలో 21మంది, బొటికర్లపాడు పాఠశాలలో 21మంది, బి.చిరువెళ్ళ ఎస్‌సి పాఠశాలలో 21మంది, మురుగుళ్ళ ఎస్‌సి పాఠశాలలో 12మంది, నబ్బీనగరం పాఠశాలలో 22మంది, శాంతినగరం పాఠశాలలో 22మంది, పడకండ్ల పాఠశాలలో 17మంది, టెక్కె ఉర్దుపాఠశాలలో 16మంది, వాసిలి నార్త్ ఎస్‌సి పాఠశాలలో 22మంది విద్యార్థులున్నారు. ఉపాధ్యాయుల పోస్టులు పోకుండా ఏదేని జాగ్రత్తలు పడ్డారా అనే సందేహం కూడా పలువురిలో ఉంది. ఆత్మకూరు పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి ఉర్దుపాఠశాలలో 2021-22లో ఒక్క విద్యార్థి, ఒక ఉపాధ్యాయుడు, 2022-23లో నలుగురు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు, ఈదపా ఆరుమంది విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు, ఒక స్వీపర్‌కూడా పనిచేస్తుండగా ఈపాఠశాలకు రెండు పక్కా భవనాలుండగా రిపేర్లు, బాత్‌రూముల నిర్మాణాన్ని గత ప్రభుత్వం 12లక్షల రూపాయలుతో చేసింది. రావులకొల్లులో రెండేళ్ళ క్రితం ఐదుమంది, గత సంవత్సరం ముగ్గురు విద్యార్థులు, ఈఏడాది మూతపడి ఉండగా అక్కడ రెండు భవనాలుండగా మళ్ళీ 17లక్షల రూపాయలతో భవనాలు నిర్మించారు. నాడు-నేడు అంటూ అవసరం ఉన్నాలేకున్నా లక్షలాదిరూపాయలు వెచ్చించడం విడ్డూరంగా ఉంది. ప్రభుత్వం ప్రాధమిక పాఠశాలల్లో 3,4,5తరగతులను సమీప ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడంతో ఈపరిస్థితి ఏర్పడింది. వ్యవస్థ అస్థవ్యస్థంగా మారింది. మొన్నటిదాకా అధికారంలో ఉన్న ప్రభుత్వం విద్యావ్యవస్థలో అనేకచట్టాలు తేవడం, అనేక యాప్‌లు ప్రవేశపెట్టడం, అనేక పథకాలు అమలు చేయడం అందరికీ తెల్సిందే. దాంతో వ్యవస్థ బాగా దెబ్బతిన్నదని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి పరిణామాలతో అనేకమంది తల్లిదండ్రులు తమ బిడ్డలను వ్యవప్రయాసలతో ప్రవేటు స్కూళ్ళలో చేర్చుతున్నారు. ఇక 14సంవత్సరాల లోపు చిన్నారులు బడి బయట ఉండరాదని, అనేక చట్టాలు అమలు చేస్తున్నా చిత్తుకాగితులు సేకరించడం, ఇతరత్రా పనుల్లో నిత్యంత బయట డ్రాపవుట్స్‌గా కన్పిస్తున్నారు. ఆత్మకూరు మండలంలో ఉన్నత, ప్రాధమికోన్నత, ప్రాధమిక పాఠశాలలు 76కాగా 2021-22లో 5503మంది విద్యార్థులు కాగా 2022-23లో 5126మందిగా, 2023-24లో 4481మంది విద్యార్థులు, ఈదపా 4646మంది విద్యార్థులున్నారు. ఏటా ఎన్నెన్నో కోట్ల రూపాయలతో అనేక కార్యక్రమాలు అమలుచేస్తున్న ప్రయోగాలు చేస్తున్నా విద్యార్థుల సంఖ్య తగ్గుతూనే ఉండగా ఒక్క ఆత్మకూరు మండలంలోనే 10మందికన్నా తక్కువవిద్యార్థులన్న పాఠశాలలు 11 కాగా 20మందికన్నా తక్కువగా 11పాఠశాలలుండడం గమనార్హం, ముగ్గురు, నలుగురు, ఐదుమంది విద్యార్థులన్నచోట వారు ఖచ్చితంగా ఆ పాఠశాలలో చదివేవారేనా, పాఠశాల ఉనికికోసం ఒకటి,రెండు పేర్లు తూతూమంత్రంగా నమోదుచేశారా అనే సందేహంకూడా ఉంది. గత ప్రభుత్వం పలు ప్రాధమిక పాఠశాలల్లోనుండి 3, 4, 5తరగతుల విద్యార్థులను సమీప ఉన్నత పాఠశాలలకు పంపినా అక్కడ వారికి ప్రత్యేకంగా ఉపాధ్యాయులను మాత్రం నియమించలేదు. ఉన్నత పాఠశాలలో జూనియర్‌కాలేజి అని ప్రకటించిన వైసిపి ప్రభుత్వం ఆత్మకూరులో మూడేళ్ళ క్రితం ఒక మహిళాజూనియర్‌కాలేజిని ప్రారంభించి ఒక్కరినీకూడా సిబ్బందిని, అధ్యాపకులను నియమించనందున ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులే బోధించగా పరిక్షల్లో ఈకాలేజిలో అత్యధికంగా విద్యార్థినిలు ఇంటర్‌లో ఫెయిల్‌కాగా ప్రభుత్వం తమ ప్రయోగం విఫలమైందని భావించి కాలేజిని మూసివేశారు. ఈనూతన ప్రభుత్వం గత చట్టాలను మార్చి అస్థవ్యస్థంగా మారిన విద్యావ్యవస్థను సక్రమబాటలోకి తేవాలని, విద్యార్థులు అధికంగా కోట్లాదిరూపాయలు వెచ్చించే ప్రభుత్వపాఠశాలల్లో చేరేలా చూడాలని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు.